సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 12 జనవరి 2024 : పేజీలు 12

# డెంగీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## -జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గంలో డెంగీ కేసులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆయన మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని ల్యాబ్‌లు పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవితో కలసి సిబ్బందితో సమావేశమై డెంగీ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డెంగీ పరీక్షలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సెంట్రినల్ సర్వోలెన్స్ ఆసుపత్రి మదనపల్లె ఒక్కటే కావడం, ఇక్కడ ఒక్కచోటనే ఎలీసా పద్ధతిలో మిగతా 2లో

### జగనన్నతోడు పథకాన్ని అర్హులందరూ

# సద్వినియోగం చేసుకోవాలి

## -జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్




**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జగనన్న తోడు చిరు వ్యాపారులకు వరం లాంటిదని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం జగనన్న తోడు 8వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు పొంది సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తాడేపల్లె క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నతోడు పథకం పేద ప్రజలకు వరం లాంటిదని ఈ పథకాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం చిరు వ్యాపారులకు 10 వేలు వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో మహిళల ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. ఈ డబ్బును అనవసరమైన అవసరాలకు ఉపయోగించకుండా తీసుకున్న అవసరాలకు మాత్రమే ఖర్చు చేసి ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలు అమలుచేసి పేదలకుఅండగా నిలవడం జరుగుతోందన్నారు. ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేటట్లు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ మిగతా 2లో

## రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా

# ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఖరారు

**-ఆకెపాటికే టికెట్ ఇవ్వాలంటూ గాలివీటి కుటుంబంతో పాటు ఎంపీ మిథున్ రెడ్డిలు సీఎంకు బుజ్జగింపులు**

**-ఎట్టకేలకు టికెట్ సాధించిన జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా వైసీపీ తరపున మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికీ దాదాపుగా టికెట్ ఖరారుచేస్తూ బరిలోకి దింపనున్నట్లు తెలిసింది. విజయవాడలోని తాడేపల్లిలో సీఎం క్యాంప్ కార్యాలయంలో రాజంపేట నియోజక వర్గానికి సంబంధించిన ఇరువురిని సీఎం పిలిపించి బుజ్జగించే ప్రయత్నం చేయగా వీరబల్లిలోని మంత్రి పెద్దిరెడ్డి బామరదులు ఎంపీ మిథున్ రెడ్డిలు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటికే సిఫారస్ చేయడంతో ఆకెపాటికే సీఎం టికెట్‌ను ఇవ్వడంజరిందని ఆకేపాటి వర్గీయులు చెప్పుకుంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, అన్న రఘునాద రెడ్డిలకు సీఎం ఏదో ఒక పదవి (రాజ్యసభ) ఇచ్చి మినిస్టర్‌ను చేస్తామని చెప్పగా వారు అక్కడి నుండి అలిగి వచ్చినట్లు సమాచారం. ఏదిఏమైనా టికెట్ ఆశించిన పెద్దిరెడ్డి మేనల్లుడు వీరబల్లెకు చెందిన గాలివీటి మదన్ రెడ్డి (విజయసాగర్ రెడ్డి) టిక్కెట్ కోసం ప్రయత్నాలు కొనసాగించారు. అలాగే జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి, అమర్నాథ్‌రెడ్డి కూడా టికెట్‌కోసం ప్రయత్నించారు. చివరకు గాలివీటి కుటుంబం ఐన మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డిలతో పాటు పెద్దిరెడ్డి కుటుంబం అంతా సీఎం కు బుజ్జగించి తమ పంతం నెగ్గించుకున్నరని మేడా వర్గీయులులో అక్కడక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆర్థిక బలం కలిగిన మేడా మల్లికార్జున రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చే యోచనలో సీఎం ఉన్నప్పటికీ ఇక్కడ ఆర్థిక బలం, ఎమ్మెల్యే చేసిన కార్యక్రమాలు ఏమి ఉపయోగ పడలేదని కొందరి బడా నేతల పంతం మధ్య ఈ టికెట్ వ్యవహారం ఉన్నట్లు సమాచారం. అయితే మేడా మల్లికార్జున రెడ్డి సోదరుడు, ప్రముఖ అంతఃరాష్ట్రాల కాంట్రాక్టర్ మేడా రఘునాథరెడ్డి పేరును కొంతమంది తెరపైకి తీసుకొని రావడంతో రఘునాథరెడ్డి తన అన్నకే టికెట్‌కావాలని అధిష్టానానికి స్పష్టం చేయడం జరిగింది కానీ సోదరుడు మేడా మల్లికార్జున రెడ్డికే టికెట్ ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఐనా స్కెచ్ పనిచేయలేదు. అయితే ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాత్రం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహి స్తూ ప్రజలతో మమేకమయ్యారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకొని వాలంటీర్లకు వస్త్రాల బ్యాగులు నియోజకవర్గ వ్యాప్తంగా తన కంపెనీ పేరిట సంక్రాంతి కానుకగా అందజేశారు. అలాగే గ్రామ, మండల, నియోజకవర్గ ప్రథమ, ద్వితీయ, తృతీయ నేతలతో సంప్రదింపులు చేస్తూ వారందరితో తిరిగి తనకు మద్దతు నివ్వాలని గతంలో ఏదైనా పొరపాట్లు జరిగి ఉంటే అన్నీ మరచిపోయి కలిసి కట్టుగా నిలవాలని అభ్యర్థిస్తూ కొంత మందిని సంతృప్తి పరిచారు. వర్గాలు, ఆధిపత్యపోరు విడనాడి అందరూ కలిసి పని చేయాలని విజ్ఞప్తిచేశారు. అలాగే జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని పలు కార్యక్రమాలకు ఆహ్వానించి ఆయనను వెంటబెట్టుకొని పర్యటనలు కూడా చేశారు. అమర్నాథ్ రెడ్డి కూడా మేడా మల్లికార్జున రెడ్డితో కలిసి ఇరువురు సమైక్యంగా పర్యటనలు చేశారు. ఆకేపాటికి అధిష్టానం టికెట్‌పై బుధవారం గట్టిహామీ ఇవ్వడంతో మేడా వైసిపికి మద్దతు ఇస్తారా..లేక ఇతరా పార్టీకిపోయి గట్టిపోటీ ఇస్తారా అని నియోజక వర్గంలో చర్చలు మొదలయ్యాయి. చర్చించుకున్నారు. మరో కొన్ని రోజుల్లో అధిష్టానం రాజంపేట వైసీపీ అభ్యర్థిగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## టయోటా కార్లలో నాజల్ పంప్స్ చోరీ చేసే దొంగ అరెస్ట్..



వివరాలు 2లో



వివరాలు 3లో

## పెద్దేరు కాలువలకు మహర్దశ...

## పాలనలో అందరినీ భాగస్వాములను చేసిన సీఎం



వివరాలు 4లో

## పిసిసి నూతన ఇంచార్జ్‌ను కలిసిన గాజుల భాస్కర్



**రాయచోటి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇన్చార్జ్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా స్టేట్ ఎక్సిక్యూటివ్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా బుధవారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ కు వచ్చిన మాణిక్యం ఠాగూర్ ను పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అంతకుముందే ర్యాలీలో పాల్గొన్న వారు ఘన స్వాగతం పలికారు. 2019 రాజంపేట అసెంబ్లీ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ నాయకుడు గాజుల భాస్కర్ మాణిక్య ఠాగూర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి అందరూ పనిచేయాలని మాణిక్యం ఠాగూర్ చెప్పినట్లు గాజుల భాస్కర్ తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రైల్వే కోడూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. రైల్వేకోడూరులో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముఖ్యంగా కోడి పందాలు, పేకాట ఆడటానికి వెళ్లినవారు, ఇవన్నీ ఆడించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా, ఆనందోత్సాహాలతో ఈ మూడు రోజులు పండుగలను జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

## చండికాయాగంలో పాల్గొన్న సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి శ్రీదేవి భూదేవి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు చండీకాయాగం నిర్వహిస్తున్నారు. గురువారం చివరి రోజు తిరుమల- తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి చండీ యాగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వెల్లాల నరసింహయ్య స్వామి అర్చన చేసి పుట్టా సుధాకర్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, బోరెడ్డి నరసింహారెడ్డి, వెంకటరెడ్డి ,చెన్న కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టయోటా కార్లలో నాజల్ పంప్స్ చోరీ చేసే దొంగ అరెస్ట్..

**-రూ.20 లక్షలకు పైగా విలువైన నాజల్స్, కారు సీజ్..**

**-అరెస్ట్ వివరాలను వెల్లడించిన మదనపల్లి డి.ఎస్.పి కేశప్ప....**

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి కేంద్రంగా టయోటా కార్లలో ఖరీదైన నాజల్ పంప్స్ దొంగలించే నిందితున్ని గురువారం ముదివేడు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పి కేశప్ప మీడియాకు తెలిపిన వివరాలు.. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్దమండెం మండలం, కలిచర్ల బండమీద వీధికి చెందిన చాంద్ బాషా కుమారుడు ఎం.హర్షద్(19) మదనపల్లి కేంద్రంగా ఖరీదైన టయోటా కార్లలో గుట్టుచప్పుడు కాకుండా నాజల్ పంప్స్ చోరీ చేసేవాడన్నారు. చోరీ చేసిన నాజల్ పంప్స్ ను కారులో కర్ణాటక కు తరలించి బెంగళూరులో విక్రయించే వాడిని చెప్పారు. ఈ నేపథ్యంలో మదనపల్లి తదితర ప్రాంతాలలో 12 టయోటా కార్లలో దొంగలించిన రూ. 20వేల రూపాయలకు పైగా విలువ చేసే నాజల్ పంప్స్ విప్పుకుని కారులో బెంగళూరుకు తరలిస్తుండగా హర్షద్ ను కురబలకోట మండలంలోని అంగళ్ళు రోడ్డు మదనపల్లి సమీపంలో అదుపులోకి తీసుకుని అతని వద్ద పట్టుబడిన రూ. 20 లక్షల విలువ చేసే నాజల్ పంప్స్, కారును సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితున్ని ముదివేడు పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం అతను నేరం అంగీకరించడంతో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ, ఎస్సై మరియు సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు. మీడియా సమావేశంలో సిఐలు వలి బసు, ఎన్.శేఖర్, శివంజనేయులు, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్నతోడు పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)** అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం 8వ విడతలో జిల్లాలో మొత్త 13,269 మంది లబ్ధిదారులకు రూ. 1404.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాలకు జమ. జిల్లాలో జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది, సకాలంలో చెల్లించిన 17,698 మందికి రూ. 42.43 లక్షలు వడ్డీ రియంబర్స్మెంట్ కింద జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం చిరు వ్యాపారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వ్యాపారులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లైతే మళ్ళీ వడ్డీ లేని రుణాలు పొందవచ్చునన్నారు. వీధి వ్యాపారులకు బాసటగా నిలుస్తున్న జగనన్నతోడు పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు మెగాచెక్కును అందజేశారు.



## జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప, మేజర్‌న్యూస్:** జిల్లాలో అన్నిరకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, అన్ని రకాల సంక్షేమ పథకాల అమలు తీరుపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సంబందిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాను అన్ని అంశాలలో ముందంజలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి, వైయస్సార్ క్లినిక్ లు, తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై దృష్టిని సారించి వెంటనే పనులు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలని పంచాయతీరాజ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నాడు- నేడులో భాగంగా జరుగుతున్న పనులను నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల ద్వారా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, ఐ సీడీఎస్, హౌసింగ్,ఎస్ ఎస్ ఏ పీవో శ్రీలక్ష్మి, కృష్ణయ్య, అంబవరం ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో - పంటలు పండించే విధానం

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని కోమన్నోతల గ్రామంలో ఐసిఆర్‌పి హరిత బీడు భూమిలో డిఆర్‌పి మోడల్ వేయడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాధార పరిస్థితుల్లో రైతులు పంటలు పండించుకొనేలా ఈ మోడల్ ఉపయోగపడుతుంది ఈ మోడల్ వల్ల 365 రోజులు భూమిని పచ్చగా కప్పి ఉంచడం జరుగుతుంది. భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకోవడానికి నిరంతర ఆదాయాన్ని పొంది రైతు అదిక దిగబడులు పొందవచ్చు అని ఆయన అన్నారు. ఈ మోడల్ వేసే విధానం ఘనజీవామృతం వేసి విత్తనాలను బీజామృతం, ఘనజీవామృతం, బంక మట్టి, బూడిద వేసి విత్తన గుళికలు తయారుచేసి విత్తనం దగ్గర ఘన జీవామృతం వేసి విత్తన గుళికలు పెట్టడం జరిగింది ఈ విధంగా చేయడం వల్ల ఆరు నెలల వరకు వర్షం లేకపోయినా విత్తనం అనేది చెడిపోకుండా ఉంటుందిఅని అన్నారు. 10 ఎంఎం వర్షం పడినా తేమశాతాన్ని పట్టి ఉంచి మొలకలు వస్తాయి అని అన్నారు. కంది,ఆముదం, అలసంద, అనప, సద్ద, మొటిక ఆరు రకాల విత్తనాలను విత్తన గుళికలుగా తయారుచేసి 3 అడుగుల ఒక కంది, దక్షిణం అలసంద విత్తనాలు పెట్టించడం జరిగింది అలా పెట్టడం వల్ల రైతుకు రెండు నెలల నుండి ఆదాయాన్ని పొందవచ్చునిఅన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్, యూనిట్ ఇంచార్జ్ యామినీ లత, జయనాయక్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ అరుణ,రమణయ్య,ప్రసాదరెడ్డి బాదుల్లాబి, జయలక్ష్మి, శోభ,హరిత, రైతులు పాల్గొన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** మా తాతల కాలం నుండి వ్యవసాయం చేసుకుంటున్న భూమిని జగనన్న ప్రభుత్వం జగనన్న గృహాల కోసం మంజూరు చేసి మా కడుపు కొడుతున్నారని అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం బండ కింద ఈడికి పల్లెకి చెందిన రామలక్ష్మమ్మ వాపోయారు. మా తండ్రిగారు మాకు ఈ భూమిని కట్నం కింద ఇచ్చారని, మాకు ఆధారం ఆ భూమి మాత్రమే ఉందన్నారు. మా వాళ్లు చనిపోతే వేసుకోవడానికి కూడా వీళ్లు లేకుండా జగనన్న ప్రభుత్వం లో జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి, మెడ విజయ శేఖర్ రెడ్డిలు గతంలో మాకు వేరొక చోట స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. కానీ ఇంతవరకు దానిపై అధికారులు కానీ ఎమ్మెల్యే కానీ స్పందించలేదన్నారు. మాభూమి పై కోర్టు నుంచి స్టేతెచ్చుకున్న,జగనన్న గృహ నిర్మాణాలను లబ్ధిదారులు ఆపకుండా కడుతున్నారని, ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. ఎమ్మెల్యే స్పందించి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.ఈ విషయంపై ఇన్చార్జి ఎమ్మార్వోను వివరణ కోరగా లబ్ధిదారులకు కట్టడాలు ఆపాలని చెప్పడం జరిగిందని, కోర్టు వివరణ వచ్చేవరకు కట్టడాలను ఆపుతామన్నారు.

## డెంగీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**(మొదటి పేజీ తరువాయి)**పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రజలకు ఎవరికైనా జ్వరం వచ్చి ఐదు రోజులు తగ్గకుంటే అప్పుడు మాత్రమే డెంగీ పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు. గత ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు జిల్లాలో 151 డెంగీ కేసులు నమోదు అయ్యాయని ఇందులో మదనపల్లె డివిజన్లో అత్యధికంగా 85 డెంగీ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. వీరందర్ని వైద్యసిబ్బంది పర్యవేక్షణలోకి తీసుకుని సకాలంలో మందులు అందించడంతో పాటు అవసరమైన వారిని ఆసుపత్రికి పంపి అడ్మిషన్ చేయడం వల్ల ప్రాణాపాయాలు తప్పాయన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబూనిట్ అధికారి ఖలీల్, బయోమెడికల్ ల్యాబెక్నిషియన్ ఉమాపతితో పాటుసిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దేరు కాలువలకు మహర్దశ...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల ప్రజలకు సాగునీటికి జీవనాడిగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు గత రెండేళ్లుగా కాలవలు శుభ్రం చేయకపోవడంతో కంపచెట్లతో నిండి సాగునీరు అందలేదు. ప్రాజెక్టు పలుమార్లు నిండిన కాలువలు శుభ్రం లేక నీరు విడుదల చేయక రైతులు పంట వేయలేకపోయారు.ఈ విషయమై పలువురు రైతులు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కు ఫిర్యాదులు పంపారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంటనే కాలువలు మరమ్మతులకు ఉపాధి హామీ పనులతో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ విషయాన్ని ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్ప లు కాలువల పనుల నిర్వహణ అంచనా తయారు చేయాలని ఇంజనీరు రామన్నకు సూచించారు. ఆయన యుద్ధ ప్రాతిపదికన కుడి ఎడమ కాలువలు శుభ్రం చేయడానికి 40 లక్షల తో ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే పనులకు శ్రీకారం చుట్టడం విశేషం. ఈ కాలువల శుభ్రం చేసే పనులతో ఆయకట్టులోని జుంజురపెంట, ఆర్ ఎన్ తాండ, కొటాల, గోపిదిన్నె పంచాయతీలోని ఉపాధి కూలీలకు పనులు దొరకడంతోపాటు కాలువలు శుభ్రమై నీరు విడుదల చేస్తే రబీ పంటలకు సులభం అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు చేపట్టడంపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఉపాధి హామీ అధికారులకు పాయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:**ములకలచెరువు మండలంలోని కోనేటివారిపల్లి పంచాయతీ ఏడుమడకలపల్లిలో సమీపంలో గురువారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై గాయత్రి తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.7140 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ నాయక్, సిబ్బంది మహేంద్ర కుమార్, వెంకటేష్, సిరాజ్ పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు అభివృద్ధికి మలుపు

**- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** టిడిపి గెలుపు అభివృద్ధికి మలుపని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మైదుకూరురోడ్డులోని వస్త్రభారతి, స్వవస్త్రభారతి క్లాత్ మార్కెట్ నందు వాణిజ్య సముదాయాల నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోను ప్రచారం చేసి వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఎంపిపి గురివిరెడ్డి తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, యువనాయకులు బచ్చల వీరప్రతాప్, క్లాత్ మార్కెట్ అసోషియేషన్ వారు చీమల రాఘవేంద్ర రెడ్డి, మేరువ పెంచలయ్య,రవ్వా అనిల్,పల్లా ప్రవీణ్, దేవరశెట్టి ఆదినారాయణ,వల్లంకొండు మల్లి, ఉమ్మడి నాగభూషణం,అగ్గారపు వెంకటస్వామి,అంజనేయులు,సుంకు బాలాజీ,మోతుకూరు వెంకటసుబ్బయ్య, అంపావతిన రవి,మేడా సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు,పాములేటి నరసింహులు,యర్రన్న, భోగా బాలవీరయ్య, సోమా బాలయ్య తలారి పుల్లయ్య, టప్పా మహబూబ్ బాషా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యం ఠాగూర్‌ను కలిసిన అన్నమయ్య డిసిసి

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇన్చార్జ్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా స్టేట్ ఎక్సిక్యూటివ్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా బుధవారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌కువచ్చిన మాణిక్యం ఠాగూర్‌ను అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందే గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి 150 వాహనాలతో నిర్వహించిన కాన్వాయ్ లో అల్లాబకష్ ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మదనపల్లి రెడ్డి సాహెబ్, కోడూరు గోసాల దేవి, శాంతయ్య, తంబళ్లపల్లె,పీలేర్, రాయచోటి, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, యువజన అధ్యక్షుడు ఖాదర్, మైనార్టీ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, మహమ్మద్ రఫీ, కిసాన్ చెన్న కృష్ణ, అమీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.అంతకుముందే ర్యాలీలో పాల్గొన్న ఆయన గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికారని ఆయన తెలిపారు.



## రా కదలి రా సభను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రా కదలి రా సభను జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పరిధిలో రా.. కదలి రా...కార్యక్రమం జరగనున్నదన్నారు. రాష్ట్ర, జిల్లా అభివృద్ధి, సంక్షేమం, కుంభకోణాలు, అక్రమాలు గురించి బాబు మాట్లాడుతున్నారని ఆయన వివరించారు.బాబు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.వైసీపీ పాలనను చూస్తుంటే రాతి యుగాన్ని తలపిస్తోందన్నారు.ఇంతవరకు జగన్ ప్రభుత్వ ఆస్తులను, ఆదాయానికి తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని విమర్శించారు. రానున్న 25 ఏండ్లు ప్రజలు మద్యం తాగుతారని, దానిపై రానున్న అదాయాన్ని కూడా తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. జిల్లాకు వైసీపీ ఏమి చేసింది, గాలేరు- నగరి ప్రాజెక్ట్ అనేదికాదు ఏప్రాజెక్టుకూడా పూర్తి చేయలేదన్నారు. నాడు నిమ్మ చెట్లు ఎండిపోతు ఉంటే బాబు నీరు అందించారని గుర్తు చేశారు. రాజోలు ఆనకట్ట నిర్మాణం పూర్తి చేయలేదు,రూ 500 కోట్లతో బుుషి కొండను చదును చేసి ఇల్లు కట్టినంత డబ్బుతో ఈ ప్రాజెక్టు చేయవచ్చు గదా అని ప్రశ్నించారు. సీమ ప్రజల అవసరాలను నీ బుుషికొండ ప్యాలెస్‌డబ్బుతో తీర్చవచ్చు అని ఆయన హితవు పలికారు. సీఎంగా జగన్ బాధ్యత మరచి ప్రవర్తిస్తున్నారని, విలాసాలకు అలవాటుపడ్డారని ఆయన ఆరోపించారు.మద్యం రేట్లు అమాంతం పెంచి రూ 70 వేల కోట్లు, కరెంట్ చార్జీలుపెంచి 65 వేల కోట్ల రూపాయల ఆదాయం, మిగితా ఆదాయం ఏమి అయ్యిందన్నారు. పరిపాలనా ఖర్చులుపోను ఆదాయం ఎక్కడికి మళ్లిందని ఆయన ప్రశ్నించారు. నీటి పారుదల సామర్థ్యం ఎందుకు పెంచలేదు.పోలవరం 25 శాతం బాబు పూర్తి చేశారు, మిగులు ఇంకా వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదు.బాబు పై కేసులు పెట్టిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలపై ఎందుకు దృష్టి సారించలేక పోయిందన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు అసలు మొదలు పెట్టలేదు, దానిపై కేసు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. రా కదలి రా కార్యక్రమానికి టిడిపి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు అందరూ పాల్గొననున్నారని ఆయన వివరించారు.ప్రత్యేక హోదా పై చిత్తశుద్ధి లేని వైసీపీ ప్రభుత్వం అంగన్వాడి లు చేస్తున్న ధర్నాలు, నిరసనలతో సగం చేసినా మనకు ప్రత్యేక హోదా వచ్చేదని ఆయన అన్నారు.లాండ్ టైట్లింగ్ యాక్ట్ ఒక దోపిడి, వారి పాస్ బుక్, సరిహద్దు రాళ్లపై జగన్ ఫోటో ఎందుకు? అని ప్రశ్నించారు.అనవసర ఖర్చుల వలన ప్రాజెక్టులు పూర్తి అయ్యేవని ఆయన సూచించారు.రా కదలి రా కార్యక్రమానికి ప్రజలు పెద్దయెత్తున తరలి రావాలి అని కోరారు. వేలల్లో దొంగ ఓట్లు ఎక్కించిన వైసీపీ నాయకులు,సంక్షేమం పని చేసి ఉంటే దొంగ ఓట్లు అవసరమా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బయ్య, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీని విమర్శించే అర్హత లేదు

**- మండల అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధమే**

**- పాఠశాల కమిటీ చైర్మన్ కూడా గెలవలేని స్థాయి మీది**

**- వైఎస్ఆర్‌సిపి ఎంపిటిసిలు ధ్వజం**



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డిని విమర్శించే అర్హత తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డికి లేదని వైకాపా ఎంపిటిసిలు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక గండిరోడ్డులో ఉన్న వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 30 ఏళ్ల నుంచి వివిధ పదవుల ద్వారా వేంపల్లె మండలాభివృద్ధికి విశేష సేవలు అందించిన ఘనత జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి దేనన్నారు. అలాగే టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి, కన్వీనర్ రామమునిరెడ్డి చౌకబారు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. సిఎం సొంత నియోజకవర్గం పులివెందుల తర్వాత వేంపల్లె మండలం ఎంతో అభివృద్ధి జరిగిందని, నాలుగున్నరేళ్ల కాలంలో వందల కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగాయని, వాటిని చూసి ఓర్వలేక స్థానిక జడ్పీటీసీపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ కూడా గెలవలేని స్థాయి రామమునిరెడ్డిది నని అన్నారు. అలాగే గిడ్డంగివారిపల్లి మిని రిజర్వాయర్ కు సంబంధించి సుమారు రూ.70-80 కోట్లు పనులు జరిగాయని, అయితే కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి చెరి యాభై కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించడం అవివేకంగా ఉందన్నారు. అంతేకాకుండా మినీ రిజర్వాయర్ ద్వారా చూట్టు ఉన్న గ్రామ ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సిఎం జగన్ శ్రద్ధ చూపి రూ.198 కోట్ల వ్యయంతో మినీ రిజర్వాయరు మంజూరు చేశారన్నారు. అందుకు సంబంధించి అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టేందుకు అధికారుల సూచనల మేరకు సమీపంలోని పాపాగ్నినది నుంచి ఇసుక, అలవలపాడు నుంచి బంకమట్టి తోలుతుంటే..టిడిపి నాయకులు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.కడప-పులివెందుల రోడ్డుకు రూ.60 లక్షలు, గండిరోడ్డుకు రూ. 40 లక్షలు పగులగొట్టేందుకు మంజూరు కాగా, వాటిని ఒక కాంట్రాక్టర్ పనులు దక్కించుకుని పని చేస్తుంటే..జడ్పీటీసీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపించడం సబబు కాదన్నారు. దీనిపై ఏ చర్చకైనా సిద్ధమే అంటూ వైకాపా ఎంపిటిసిలు సవాల్ పలికారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో వేంపల్లె పంచాయతీ పరిధిలో 10 ఎంపిటిసిలు ఉండగా.. రిజర్వేషన్ ప్రాతిపదికన అభ్యర్థులను పెట్టడం జరిగిందని, ఇడుపులపాయ నుంచి ఎంపిటిసి అభ్యర్థిగా ఎమ్.రవి కుమార్ రెడ్డి పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రి, వైస్ ఎంపిపి బాబాషరీఫ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మడిగోపాల్ రెడ్డి, భారతి, హబిబుల్లా, కొండయ్య, బ్రహ్మయ్య, కోఆప్షన్ అస్సానయ్య తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సరాసరి ధరను బట్టి పరిహారం చెల్లిస్తాం

**- జాతీయ రహదారి అవార్డు విచారణ - ఆర్డీవో శ్రీనివాసులు**

**రాజుపాళెంమేజర్ న్యూస్:** వేంపల్లి -చాగలమర్రి జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి భూములు కోల్పోతున్న రైతులకు రిజిస్టర్ విలువ కన్నా రెట్టింపు పరిహారం చెల్లిస్తామని జమ్మలమడుగు రెవిన్యూ అధికారి జి. శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని ఎంపీడీవో సభా భవనంలో రైతులకు నష్టపరిహారం చెల్లింపులో అవార్డు విచారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గత మూడేళ్ల కాలానికి రిజిస్టర్ విలువలో సరాసరి ధరను లెక్కల్లోకి తీసుకొని ఆ విలువ కన్నా రెట్టింపు పరిహారం రైతులకు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు దగ్గర భూమి కోల్పోతున్న రైతులకు దూరంగా ఉన్న పొలాలకు పరిహార విషయంలో వ్యత్యాసం ఉంటుందన్నారు. అయారెవెన్యూ పొలాలను బట్టి రిజిస్ట్రేషన్ విలువ మారుతూ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగానే ఈ పరిహారం అంచనా వేయడం జరుగుతుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే జాతీయ రహదారి నెంబర్-440కిభూమి కోల్పోతున్న రైతులకు పరిహారం విషయంలో న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మండలానికి అంతటి కలిపి సుమారుగా 107 ఎకరాల్లో భూ సేకరణ జరిగిందన్నారు. భూ సేకరణ కు కాకుండా సుమారుగా 660 కోట్లు తో ఈ రగదారికి అంచనాలు రూపొందించారు ఈ సమావేశంలో తహశీల్దార్ ఇందిర రాణి, నేషనల్ హైవే ఏఈ సురేంద్ర రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సాయినాథ్ రెడ్డి, మండల సర్వే అధికారి గురు శేఖర్ రెడ్డి ఇంచార్జి ఆర్ ఐ, అశోక్ కుమార్ ఆయా గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.



## 25న జరుగు ఉరుసు సందర్భంగా నేడు ధ్వజారోహణం(నశాన్)



**కడప మేజర్ న్యూస్:** ఈనెల 25వ తేదీన స్థానిక ఆస్థాన ఏ హజరత్ సయ్యద్ షా గౌస్ సరమ్మద్ ఖాద్రి రహమతుల్లా అలయ్ గారి 185వ గందోత్సవం, (ఉరుసు) సందర్భంగా నేడు ద్వజారోహణం ఉంటుందని పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ భాష ఖాద్రి, కమిటీ సభ్యులు షేక్ కరీముల్లా, అలీమ్, పర్వేజ్,నాసిర్ ఆయుబ్ ఖాన్ తెలిపారు. ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కడప రవీంద్రనగర్ హుజరా మసీద్ దగ్గర 12వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు ఈ కార్యక్రమంలో గురువు అభిమానులు శిష్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి



**వల్లూరు మేజర్ న్యూస్:** 2024 నూతన సంవత్సరం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను శ్రీ ఈశ్వర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ తాడిగొట్ల అమర్నాథ్ రెడ్డి, వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డిలు ఆవిష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల వద్దకు నిష్పక్షపాతంగా వాస్తవాలు తెలియజేసిది నేటి దినపత్రిక సూర్య అన్నారు, పాఠకులకు ప్రజలకు అర్థమయ్యే రీతిలో క్యాలెండర్ రూపొందించారని అన్నారు, సూర్య దినపత్రిక సిబ్బందికి శుభాకాంక్షలు అని తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాతకు అరుదైన గౌరవం అభినందనీయం

### -స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాతకు అరుదైన గౌరవం అందించేలా ప్రభుత్వం చేపట్టినటువంటి చర్యలు అభినందనీయమని స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దకొండప్పకాలనీ, శ్రీరామ టెంపుల్, ఎస్.బిఐ కాలనీ సచివాలయం పరిధిలోని ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా అంబేద్కర్ స్మరణ కార్యక్రమం మరియు సంతకాలు సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమత సంకల్పం ప్రతిబింబించేలా అంబేద్కర్ సిద్ధాంతాలను మరియు ఆశయాలను కొనసాగించే చర్యలను చేపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందనీయులని అలాగే అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయడమే మన ముందున్న ప్రథమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, జె. సి. ఎస్ ఇంచార్జులు చంద్రమౌళి, కిషోర్, కౌన్సిలర్ లక్ష్మి ప్రసన్న, భార్గవి, రజియా, గుల్జర్, కొండల్ రావు, రామాంజనమ్మ, ఖాదర్, రంగ నాయకులు, నాయకులు వెంకట సుబ్బయ్య, నూరుల్లా, నాగరాజు, సంపత్, మోట రాజా, డేనియల్,మస్తాన్,రవి, శ్రీరాములు, కోళ్ల భాస్కర్, మూర్తి, రాజేష్, ప్రేంచంద్, కిరణ్, కో ఆప్షన్ చంద్రమౌళి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గృహసారదులు పాల్గొన్నారు.

## మంచి వార్త కథనాలు రావాలి...

### -సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీడీవో జయశ్రీ..

**వల్లూరు మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే మంచి వార్త కథనాలు ప్రచురించాలని ఎంపీడీవో పి జయశ్రీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండరును జయశ్రీ ఆవిష్కరించారు. పండగ విశేషాలు తెలుపుతూ అర్థం అయ్యే రీతిలో క్యాలెండర్ రూపకల్పన బాగుందన్నారు. వివిధ ప్రాంతాల విశేషాలను తెలుపుతూ నేటి సమాజంలో పత్రికలు ప్రజలు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతున్నాయి అన్నారు క్యాలెండర్ను చక్కగా డిజైన్‌చేసి పాఠకులకు అందించిన పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈవోపీ ఆర్ డి ప్రసాద్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# పాలనలో అందరినీ భాగస్వాములను చేసిన సీఎం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పాలనలో అందరినీ భాగస్వాములను చేసి అంబేద్కర్ ఆశయాలు నిజం చేసిన వ్యక్తి సీఎం జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రాచమల్లు వారి రాజన్న భోజన కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణను ప్రజలంతా పెద్ద పండుగ భావిస్తున్నారని ఇది ఒకబృహత్తర కార్యక్రమం వైసీపీ హయాంలో పునాదిపట్టడం అదృష్టమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాచమల్ల వారి రాజన్న భోజనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను పరిశీలించి మనకు రాజ్యాంగాన్ని అందించారని ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 20 ఎకరాలలో 125 అడుగులు అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జరగబోతుందని జగన్ అంబేద్కర్ ఆలోచనలను ప్రజలకు చూపించే ప్రయత్నం చేస్తూ నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీలకు పెద్దపీట వేశామని అందుకే వారికి పదవులు, అధికారం ఉండాలని వారిని నాయకులనుచేసి అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తాము అడుగులు వేసామని సామాజిక గౌరవాన్ని పెంపొందించామని నాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. ఒక జాతిని ఒక కులాన్ని దూషిస్తూ కులంలో ఎవరైనాపుట్టాలి అనుకుంటారా అనటం తప్పు అని ఆయన తెలిపారు. పేదరిక నిర్మూలనలో భాగంగా ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు అందించామని ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత నివ్వాలంటూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి సచివాలయానికి సంబంధించి ఐదు మందిని విజయవాడకు ఆహ్వానిస్తూ పొద్దుటూరు నియోజకవర్గ పరిధి నుండి ఆశించిన స్థాయి కన్నా ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీలను విజయవాడకు పంపిస్తున్నామని వాళ్లకు అవసరమయ్యే అన్నివసతులు కల్పిస్తామని వివరించారు. వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళాధ్యక్షురాలు కోనేటి సునంద, ఆర్పీసిపి మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, వైసీపీ ఎస్సీ కమ్యూనిటీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల కుటుంబాల్లో ముందస్తు సంక్రాంతి కళ

### -జిల్లా వ్యాప్తంగా 16,004 మందికి రూ. 16.93 కోట్ల "జగనన్న తోడు" లబ్ది




**కడప, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "జగనన్న తోడు" పథకం చిరు వ్యాపారుల జీవితాల్లో ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందనికలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంత్రులు, సంబందిత ముఖ్య కార్యదర్శులతో కలిసి.. "జగనన్న తోడు" పథకం 8వ విడత లబ్ది మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతోపాటు డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి సురేష్ రెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జల వెంకటలక్ష్మి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహా మండలి సలహాదారులు పి. శివ ప్రసాద్ రెడ్డిలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. స్థానిక విసి హాలులో 8వ విడత "జగనన్న తోడు" పథకానికి సంబంధించి జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 16,004 మంది చిరువ్యాపారులకు మంజూరయిన రూ.16,93, 37,000లతో పాటు.. 20,105 మంది మహిళలకు మంజూరైన రూ. 44,41,899 ల వడ్డీ రాయితీ మొత్తం మెగా చెక్కును.. గౌరవ అతిథులతో కలిసి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు లబ్దిదారులకు అందజేశారు. విసి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జగనన్న తోడు కార్యక్రమం ద్వారా పేద చిరు వ్యాపారస్తులకు ఎలాంటి వడ్డీ లేకుండా రూ.10 వేలు అందించడం జరుగుతోందని, ఈ రుణం సంవత్సర కాలంలో వడ్డీ లేకుండా కేవలం రూ.10 వేలు మాత్రమే తిరిగి చెల్లించేలా ప్రభుత్వం సౌలభ్యం కల్పించిందన్నారు. ఋణం పూర్తయిన తరువాత మరోసారి రూ.10 వేలు తీసుకునే అవకాశం ఉందన్నారు. "జగనన్న తోడు" పథకాన్ని లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగించుకుని తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటూ.. బలోపేతం కావాలని కలెక్టర్ కోరారు. జగనన్న తోడు పథకం ద్వారా.. అందిన ప్రభుత్వ ఆర్థిక సాయంతో.. లబ్దిదారుల కుటుంబాల్లో ముందస్తు సంక్రాంతి కళ కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయంతో వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ.. లబ్దిదారులకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అర్హత ఉండి "జగనన్న తోడు" లబ్ధిని ఇంకనూ ఎవరైనా పొందలేక పోయి ఉంటే.. సంబందిత గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతరాయంగా సాగే ప్రక్రియ అని.. "జగనన్న తోడు" పథకంకు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రంలో సంబందిత డీఆర్డీఏ, మెప్మా అధికారులను గానీ తెలియచేయవచ్చన్నారు. జగనన్న తోడు అన్ని విడతలు (1 నుండి 8 వ విడత వరకు) కలిపి జిల్లా మొత్తం ఇప్పటి వరకు 89,848 మంది లబ్దిదారులకు గాను రూ.163,18,07,000 లు పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్రంలోనే అత్యధిక ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద చిరు వ్యాపారులకు మరియు సంప్రదాయ వృత్తి వ్యాపారులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.

# జనసేనతోనే అవినీతి రహిత పాలన సాధ్యం

– ఇంటింటికి కరపత్రాలను అందజేస్తున్న జనసేన నాయకులు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** జనసేనతోనే అవినీతి రహిత పాలన సాధ్యమని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, రాజంపేట జనసేన యువ నాయకుడు పోలిశెట్టి శ్రీనివాసులు అన్నారు.రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లి జనసేన వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో గురువారం సుండుపల్లె మండలంలోని మడితాడు పంచాయతీలోని పలు గ్రామాలలో బెస్తపల్లి,బైనేనిమాలల్లి కొని రెడ్డిగారిపల్లి,నడిం తురకపల్లి, జీకే రాచపల్లిలో 137వ రోజు పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రూపొందించిన మేనిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,పేద బడుగు బలహీన మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు.వైసిపి అరాచక పాలనను ప్రజలు దృష్టిలో పెట్టుకొని జరగనున్న ఎన్నికల్లో జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో చౌడయ్య,కిషోర్,జనసేన వీర మహిళలు జెడ్డా శిరీష,లక్ష్మమ్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం అందించాం, ఆశీర్వదించండి

### ప్రజా సమస్యలు పరిష్కరించడానికే గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం – ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమం అందించామని, తమను ఆదరించాలని కోరుతూ, గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధి లోని శెట్టిపల్లి,ఊజార్లపల్లి,నక్కరాశి పల్లి, జనుపువారి పల్లి, ఆలేటిపల్లి, తాకాటంవారిపల్లి, దేగానిపల్లి, బాలసానిపల్లి, గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలుహారతులుపట్టి ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సంక్షేమం పైఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిమాట్లాడుతూ నియోజక వర్గంలో ఎన్నడూలేనివిధంగాఅభివృద్ధి చేశామని, సంక్షేమా న్ని ప్రతి ఇంటికి అందజేశామని వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఆదరిం చాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర,వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, బి. కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, ఆర్ఐ లు శ్రీనివాసులు, బాలాజీ, ట్రాన్స్ కో ఏఈ గిరి, వెలుగు ఏపీఎం మురళి, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి అయూబ్, బి. కొత్తకోట నగర పంచాయతీ జేసీఎస్ కన్వీనర్ పసుపులేటి మోహన్ బాబు, టౌన్ అధ్యక్షులు చిన్ని కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మాలిక్, మాజీ ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు రమేష్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మధుకర్ రెడ్డి, పెన్నయ్య, రవి, సదాశివారెడ్డి, ఇంద్రారెడ్డి, రామనాథరెడ్డి, కుమార్ నాయుడు, జాబీర్, ఎస్ఎస్ ఫయాజ్, నరసింహులు నాయుడు, దేగానిపల్లి వాలంటీర్ మంజునాథరెడ్డి,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మునిసి పాలిటీ 10వ వార్డుకు చెందిన వైకాపా నాయ కులు తెలుగుదేశంపార్టీ లో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక మైదుకూరు నియోజ వర్గం మైదుకూరు మునిసిపాలిటీ 10 వార్డుకు చెందిన చంద్రాయుడు వారి అనుచర వర్గం సుమారు 35 కుటుంబాల వారు వైకాపా నుండి తెదేపా లో మోదుకూరు టిడిపి ఇన్ చార్జీ మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తో పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల సముచిత స్థానం ఇస్తానని అందరితో కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని కోరడమైనది. కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు తో పాటు 10 వ వార్డు కౌన్సిలర్ సుబ్బారెడ్డి, జనసేన ఇన్ ఛార్జ్ పందిటి మల్లోత్రా తెదేపా సీనియర్ నాయకులు ధనపాల జగన్,బియన్ శ్రీనివాసులు, ఏపీ రవీంద్ర,బిపి సుధ,పాల మాబు,సుధాకర్ రెడ్డి, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# వైవీయూ వైద్య శిబిరానికి విస్తృత స్పందన



**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** బోధన, పరి శోధన, సేవ అనే ప్రధాన లక్ష్యాలతో ముందుకు వెళుతున్న యోగివేమన విశ్వవిద్యాలయం సమాజ సేవలో నిత్యం భాగసామ్యం అవుతోందని ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండలం మిట్టమీద పల్లెలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య చింతా సుధాకర్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా నిత్యం విశ్వ విద్యాలయం ప్రజోపయోగ కార్యక్రమం చేపడు తోందన్నారు. వైవీయూ సేవలు పల్లెలకు విస్తరి స్తున్నా యన్నారు. వృద్ధులు తరచుగా వైద్యం పొందడం ద్వారా జీవితకాలం పొడిగించుకోవచ్చ న్నారు. ఎన్ఎస్ఎస్ సేవలను అభినందించారు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ విశ్వ విద్యాలయం అందించే వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యం అందించడం తోపాటు ఉచితంగా మందు లు ఇస్తున్నారన్నారు. ఎముకలు కీళ్ల వ్యాధి నిపుణులు డా.కె.పార్థసారథి మాట్లాడుతూ వైద్య సేవలతోపాటు సలహాలు, సూచనలు అందించారు.ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డా. ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లా డుతూ ఎన్ఎస్ఎస్ సేవల గురించి వివరి ంచారు. విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విద్యార్థులు ఉచితంగా బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైవీయూ ప్రోగ్రామ్ ఆఫీసరుఆచార్య అనిత పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వీవోలు జాతీయ సేవా పథకం వీవోలు డా. ఎస్.పి.వెంకటరమణ, డా. టి చంద్రశేఖర్, దా. సునీత, డా. శ్రీధర్రెడ్డి, డా. శ్రీనివాసరా వు వైవీయూ వైద్యులు డా. పవన్, డా రెడ్డిబాష, గ్రామీణులు పాల్గొన్నారు.



# క్రీడల్లో రానించి, గ్రామానికి మంచి పేరు తీసుకోరావాలి

### – గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు క్రీడల్లో రానించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వైకాపా యువనేత, గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ ఆకాంక్షించారు. గురువారం స్థానిక జడ్పీటీసీ క్రీడా మైదానం నందు ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంత ఆణిముత్యాలను వెలికితీ సేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. దీంతో మారుమూల గ్రామా ల్లో సైతం క్రీడల్లో మక్కువ చూపే ందుకు ఎంతో దోహద మన్నారు. అలాగే క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారునికి ఆత్మవిశ్వాసం పెరుగుతుంద న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం, విద్య,క్రీడలతోరాష్ట్రాన్నిప్రగతిపథంలో నడిపిస్తు న్నార న్నారు. అంతేకాకుండా కబడ్డీ పోటీల్లో వీరన్నగట్టుపల్లి గ్రామం విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివిజ సంపతి, ఫిజికల్ డ్కెరెక్టర్ రాజశేఖర్, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులు, కన్వీనర్ పోతిరెడ్డి శ్రావణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడా ఆణిముత్యాలను వెలికితీయడమే ఆడుదాం ఆంధ్ర ఉద్దేశ్యం

### – జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుగుతున్నాయి.గురువారం మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న క్రీడలను జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి ఆసక్తిగా తిలకించారు.ఇందులో భాగంగా ఆమె క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ మ్యాచ్,వాలీబాల్ క్రీడలకు టాస్ వేశారు.కాసేపు ఆమె వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడలను విద్యార్థులు యువత చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.ఈ క్రీడలతో గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ఆణిముత్యాలను వెలికితీయడం జరుగుతుందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడలకు తెరతీసిం దన్నారు.క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో అన్ని క్రీడలు రస వత్తరంగా జరుగుతున్నాయన్నారు. మండల, నియోజక వర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాను ప్రసాద్,పీఈటి,పీడీలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్‌ని కలిసిన మదనపల్లి నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జుగా నియమితులై మొదటిసారి విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మాణిక్యం ఠాగూర్ ని గురువారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లా బకాస్,మదనపల్లి నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ త్వరలో ఏపీలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని,రాబోవు రోజులలోమనకుమంచిరోజులువస్తాయనిఆయన సూచించినట్లు వెల్లడిం చారు.ఇందులో భాగంగా మాణిక్యం ఠాగూర్,ఏపీసీసీ అధ్యక్షులు గిడుగురుద్ర రాజులు పలు సూచనలు సలహాలు ఇచ్చారని,వారి ఆదేశానుసారం పనిచేసి మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు శాయశక్తులా కృషి చేస్తామనిస్పష్టంచేశారు.మదనపల్లిమండలఅధ్యక్షులుసురేంద్రరెడ్డీ, తంబళ్లపల్లి నాయకులుచల్లనానితదితరులుమాణిక్యంఠాగూరుని కలిసిన వారిలో ఉన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి జగనన్న రక్ష

### సీయోనుపురంలో కిషోర్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా వైయ స్సార్ ఆరోగ్య పథక పరిమితిని పెంచుతూ అందించినటువంటి ఆరోగ్యశ్రీ కార్డులను, జే సి ఎస్ ఇంచార్జ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ కిషోర్ ఆధ్వర్యంలో సీయోను పురంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు కారణం కాకూడదన్న ఆలోచనలతో వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిని 25 లక్షల వరకు పెంచుతూ సువర్ణ అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికి వాటి అమలుకు చర్యలు తీసుకోగా నూతన ఫీచర్స్‌తో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను రూపొందించి అర్హత గల వారికి పంపిణీ చేయడం జరు గుతుందనిఅన్నారు.ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సురభి నాటకోత్సవాలను విజయవంతం చేయండి

## ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సురభి నాటకోత్సవాలను విజయవంతం చేయాలని ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరవనం (రాణి తోపు) లో సురభి నాటకోత్సవాలకు సంబంధించిన బ్రోచర్ లను ఆర్డిఓ వెంకటేశ్వర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ 13 నుంచి 18 వరకు నిర్వహించే నాటకోత్సవాలను కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందించాలని కోరారు. నాటకం అంటే సురభి... సురభి అంటే నాటకం అనేలా ప్రఖ్యాతగాంచిన నాటకోత్సవాలను వినాయక నాట్యమండలి ఆధ్వర్యంలో గరండాల రివర్ ఫ్రంట్ లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించుకోవడం విశేషం అన్నారు. సురభికి పుట్టినిల్లు అయిన పులివెందులలో ఈ నాటక ప్రదర్శనలు ఇవ్వడం ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చున్నారు. సినిమా చూస్తున్నట్లు ఈ నాటక ప్రదర్శనలు ఇవ్వడం సురభి కళాకారుల నైపుణ్యానికి నిదర్శనం అని తెలియజేశారు. నియోజకవర్గంలోనిప్రజలందరూఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయ స్థాయిలో క్లీన్ సిటీ అవార్డ్ గెలుచుకున్న పులివెందుల మునిసిపాలిటీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** న్యూ ఢిల్లీ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్ ల ప్రదానోత్సవ కార్యక్రమంలో పులివెందుల మునిసిపాలిటీ వచ్చిన "క్లీన్ సిటీ అవార్డ్" ను స్వీకరించిన పులివెందుల మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాద్ , కమిషనర్ నరసింహ రెడ్డి,వైస్ చైర్మన్ హాఫీజ్, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డ్ రావడానికి పులివెందుల మునిసిపాలిటీకి అడిగిన వెంటనే అన్ని వసతులు కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డికి,పడా అధికారి అనిల్ కుమార్ రెడ్డికి హృదయపూర్వకకృతజ్ఞతలుతెలియచేయడం జరిగింది. అలాగే ఇందుకు సహకరించిన పులివెందుల ప్రజలకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు ,ధన్యవాదాలు తెలియచేశారు.

# హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని చిలమకూరు ఐసిఎల్ ఫ్యాక్టరీ వద్ద నుంచి యర్రగుంటకు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ ద్వారా చేరుకొని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని ఆలాంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు గురువారం డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకర్లతో డ్రైవర్ అంజి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఈనాడు భారత ప్రభుత్వం అమలు చేయాలని అనుకుంటున్నటువంటి హిట్ అండ్ రన్ చట్టంలో మా డ్రైవర్లకు 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష, 7 లక్షల రూపాయల జరిమాన వలన నిరుపేద అయినా డ్రైవర్ల కుటుంబాలు వారి జీవితాలు పూర్తిగా అంధకారంలోకి వెలుతాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వంయందుదయవుంచి ఈ చట్టాన్ని వెనుకకు తీసుకోవలసినదిగా "ఆల్ ఆంధ్రా డ్రైవర్స్ క్లీనర్ వెల్ఫేర్ అసోసియేషన్" వై. ఎస్.ఆర్. కడప జిల్లా కమిటి సభ్యులు డ్రైవర్లు తరుపు నుండి విన్నవించుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కె ఆర్ టి కుమార్, హుస్సేన్, పాములేటి,కర్రి బాబు, కుళ్లాయప్ప, శివారెడ్డి, ఖాదర్ భాషా కడప జిల్లా కమిటీ ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో పాటు డ్రైవర్లు పాల్గొన్నారు.



# తెలుగుదేశం "రా కదలిరా" సభలకు వెల్లువెత్తిన జనాలు

## రాబోయేది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమే – మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైసిపి అన్యాయాలను,అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్రబాబు ఇటీవల అచంట, ఆళ్లగడ్డ, తుని, బొబ్బిలి తదితర ప్రాంతాల్లో జనసేన టిడిపి నాయకులు సమన్వయంతో నిర్వహించిన "రా కదలిరా" బహిరంగ సభలకు జనాలుతండోపతండాలుగాతరలివచ్చి విజయవంతం చేస్తున్నారని, వెల్లువెత్తిన జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకుని పోతుందని ఈ ఆదరణను చూసి వైసిపి నాయకుల వెన్నులో వణుకు పుట్టిందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. గురువారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ నందు మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం,జనసేన ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. ఉమ్మడి కడప జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నామని జోష్యం చెప్పారు.జిల్లా ప్రజల స్పందన జోరుకు వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమని తెలిపారు రాష్ట్రంలో పరిశ్రమలు లేవని దీంతో యువత నిరుద్యోగులుగా మిగిలారని చెప్పారు. వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి తన అనుచరులతో మాఫియాను ఏర్పాటు చేసుకొని ల్యాండ్,శాండ్,వైను,మైను దోపిడీలతో లక్షల కోట్లు దోపిడీ చేసి రాష్ట్రాన్ని లూటీ చేశారని ఆరోపించారు.అదేవిధంగారంగులపిచ్చోడు బొమ్మల పిచ్చోడు అనే నినాదంతో బాత్రూంల పైన, సర్వే రాళ్లపైన ,రైతులు పట్టాదారు పాస్ పుస్తకాల పైన, విద్యార్థుల పుస్తకాల పైన విద్యార్థులు తినే ప్లేట్ల పైన అతని బొమ్మను వేసుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని విమర్శించారు. భూమి రైతులది అయితే ఆ భూమి పత్రాలపై జగన్మోహన్‌రెడ్డి బొమ్మ ఎందుకని ప్రశ్నించారు. అదేవిధంగా భూముల రికార్డును తారుమారు చేసి వాటిని అమ్ముకునేందుకు వైకాపా ప్రభుత్వం పెద్దకుట్రచేసిందని ఆరోపించారు.ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి పాలనను ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించి తెలుగుదేశం ప్రవేశ పెట్టిన పథకాలను అన్నింటిని రద్దుచేసి ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. రాబోయేఎన్నికల్లోకూడాజగన్మోహన్‌రెడ్డి, చెల్లెలు, తల్లి కూడా వచ్చి మాకు కూడా ఒక ఛాన్స్ ఇవ్వండి అని అడగవచ్చునని తెలిపారు. కానీ ప్రజలందరూ ఆలోచించి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగాఓడించితెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వ అవినీతి అనయాలపై ప్రజలకు ఎత్తి చూపించాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై అన్యాయాలపై ప్రజలకు ఎత్తి చూపించి ప్రజలను చైతన్య పరచాలని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు గురువారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియ సమావేశం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ ప్రజలకు వైయస్సార్ సిపి చేస్తున్నఅన్యాయాలను,అక్రమాలనుఎత్తిచూపేందుకే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రా కదలిరా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను ఎత్తిచూపుతున్నారు మన నాయకుడు చంద్రబాబు నాయుడు. జగన్ ప్రభుత్వ అవినీతి అన్యాయాలపై ప్రజలను చైతన్య పరుస్తున్నారు. చంద్రబాబు నాయుడుచేపట్టినరా కదిలి రా సభలకు లక్షలాదిగా జనం హాజరై తెలుగుదేశం పార్టీని ఆశీర్వదిస్తున్నారు. సభలకు వచ్చే జనాన్ని చూసిజగన్‌కు వెన్నులో వణుకు పుట్టింది అన్నారు. ఐదేళ్ల పాలనలో యువత నిరుద్యోగులుగా మారారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నాం అని తెలిపారు. ఈకార్యక్రమంలోరాష్ట్రకార్యదర్శి రవణారెడ్డి,జిల్లాఅధికార ప్రతినిధి శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, రాష్ట్రలీగల్‌సెల్‌ప్రధానకార్యదర్శి సూర్య పెద్దిరాజు, శ్రీనివాసరెడ్డి, నెల్సన్ కుమార్, చెన్నయ్య, వెంకట శివారెడ్డి, జయచంద్ర, ఫిలిప్, పాల్గొన్నారు.

# 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విజయవాడకు తరలి వెళ్ళాలి



## సామాజిక న్యాయ శిల్పం ఆవిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

**పులివెందుల మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 125 అడుగుల ఎత్తు భారీ విగ్రహం ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి గారికి బాసట గా నిలిచేందుకు ప్రతి ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ లకు చెందిన ప్రతి ఒక్కరూ ఈ నెల 19 వ తేదీన విజయవాడ కు వెళ్ళాలని దీనికి సంబంధించిన సామాజిక న్యాయ శిల్పంపోస్టర్‌ను పులివెందులమునిసిపాలిటీ పరిధిలో నలంద స్కూల్ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప,డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి గొప్ప ఆశయాలు ఉన్న బడుగు బలహీన వర్గాల అభినవ ఆశాజ్యోతి జగన్ మోహన్ రెడ్డి అని తెలియ చేయడం జరిగింది.. కార్యక్రమంలో కౌన్సిలర్ లు బోగ్గిటి పురుషోత్తం డానియల్, రంగనాయకులు, మల్లికార్జున,కో ఆప్షన్ చంద్రమౌళి,లక్ష్మి భార్గవి, లక్ష్మి ప్రసన్న,వైఎస్సార్సీపీ నాయకులు ఎర్వా వెంకట సుబ్బయ్య, కృష్ణ మూర్తి కొండయ్య,కోలా భాస్కర్,పక్ృద్ధిన,కిరణ్, సంపత్, శ్రీరాములు, గుల్జార్ తదితరులు పెద్ద యెత్తున ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వాసవి క్లబ్ గ్రేటర్ వాసవి కపుల్స్ క్లబ్ పీలేరు సభ్యుల ప్రమాణ స్వీకారం



**పీలేరు మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం పీలేరు నందు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి211ఎ కు సంబంధించిన 30 క్లబ్బులకు ప్రెసిడెంట్స్, సెక్రటరీస్, ట్రెజరర్స్ లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్. ఎస్ నాగభూషణం ఆధ్వర్యంలో గవర్నర్ సోమి శెట్టి సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం జరిగినది. ఇందులో భాగంగా పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్ కు ప్రెసిడెంట్ గా ఆమూరి శివఫణేష్ , సెక్రటరీగా కొత్త మాసి గోవర్ధన ప్రసాద్,ట్రెజరర్‌గా రాచపల్లి అనిల్ కుమార్ వాసవి కపుల్స్ క్లబ్ కు ప్రెసిడెంట్‌గాబొగ్గరపు వెంకట సురేష్ , సెక్రటరీగా ఆమూరి శంకర్ నాథ్, ట్రెజరర్‌గా బండారు ఉమా మహేష్‌లను ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు ఆర్యవైశ్య సభ్యులు సంక్షేమానికిమావంతు సహాయ సహకారాలను అందిస్తామని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తామని తెలియజేశారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భ ముగా పీలేరులో వెంకటాద్రి ఇండ్లు దగ్గర అయ్యప్ప స్వామి గుడికి మూడు సిమెంట్ బెంచ్ లను వీటి విలువ 12000 వీటినిరాచపల్లి అనిల్ కుమార్ వితరణ చేయడం జరిగినది. పై కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా రాచపల్లి బాలాజీ, ఇస్సా నాగలక్ష్మి, వెలవలూరి వెంకటేష్ బాబు, పులిరాజా ఆనంద్,పామిడి నాగరాజా, ఆమూరిమ హీధర్,కూన ప్రభాకర్, పామిడి జయచంద్ర, జూటూరు అరవింద్ బాబు, నరేంద్ర, గణపతి , చెంగయ్య , మహిళా మండలి ప్రెసిడెంట్ పామిడి మహాలక్ష్మి ఆర్యవైశ్య సంఘం పామిడి మల్లికార్జున సభ్యులు ,ఇంటర్నేషనల్ డిస్టిక్ ఆఫీసర్లు పాల్గొన్నారు.వీరిని ఎన్నుకోవడం పట్ల ఆర్యవైశ్య సంఘం వారు వాసవి క్లబ్ గ్రేటర్ వాసవి కపుల్స్‌సభ్యులు హర్షం వ్యక్తం చేయడం జరిగినది.

# ఆడుదాం ఆంధ్ర విజేతగా చింతకుంట

### ఈఓపిఆర్‌డి శివప్రసాద్ – చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోనిఆడుదాం ఆంధ్రాకు సంబంధించిన పలు పోటీలు నిర్వహించారు. మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు చింతకుంట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో చింతకుంట,దువ్వూరు పంచాయతీ లకు చెందిన యువకులు ఆడిన క్రికెట్ పోటీలలో చింతకుంట పంచాయతీ విజేతగా నిలిచిందని యు ఓ పి ఆర్ డి శివప్రసాద్, చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంతవరకూ ఏ ప్రభుత్వానికి రాని ఆలోచన మన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వచ్చిందని,యు వతను ఉత్సహపరుస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నుండి యువత దేశ, విదేశాల్లో క్రీడల్లో రానించాలన ఉద్దేశంతో, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంబిస్తూ, అందుకు బహుమతులు మూడు లక్షల వరకు పెట్టి అందరూ ఆటల్లో పాల్గొనేటట్లు చేశారని వారు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ విజేతగా చింతకుంట టీం

# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు



బాల కార్మిక నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న పోలీసు కానిస్టేబుల్

**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి సూచనలు మేరకు సిబ్బంది బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయం పోలీస్ కానిస్టేబుల్ రాఘవేంద్ర క్రాస్ రోడ్, వైయస్సార్ సర్కిల్, పెద్దమండెం రహదారి, పాత బస్టాండ్, రాగిమాను సెంటర్ వద్ద పలు హోటల్లు, చిల్లర దుకాణాలు, వెల్డింగ్ షాపులు, మాల్స్ లలో యజమానులతో మాట్లాడుతూ బాల కార్మికులను పనులలో పెట్టుకోరాదని అలా పెట్టుకుంటే శిక్ష తప్పదని హెచ్చరించారు.అదేవిధంగా స్థానిక ప్రజలకు సైతం ఎక్కడైనా బాల కార్మికులు ఉంటే వారిని బడిలో చేర్పించి వారు విద్యలో ఉన్నత స్థాయికి చేరడానికి సహకరించాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు చేయరాదని పురుషులతో సమానంగా వారిని పాఠశాలలకు పంపి వారి ఉన్నతకి సహకరించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో హోటల్ యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### బాబు షూర్యుటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** బాబు షూర్యుటీ భవిష్యత్ గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాంలి కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పాత రవీంద్రనాథ స్కూల్ వీధి నెహ్రు నగర్ చౌడమ్మా దేవాలయం వీధిసుంకులమ్మ దేవాలయం వీధిలలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకఓటువేసిపులివెందులో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పులివెందుల ప్రజలను అభ్యర్థించిన పులి వెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వారిసతీమణిమారెడ్డిలతరెడ్డి కార్యక్రమంలో మున్సిపాలిటీ టీడీపీ నాయకులు కార్యకర్తలుఆయామండలఇంచార్జ్‌లుతదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట ప్రముఖులు గీతాంజలి సంస్థల అధినేత గీతాంజలి రమణా ని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసిన జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ .జనసేన పార్టీ నాయకులు అతికారికి కృష్ణ తన నివాసానికి విచ్చేసిన వారికి ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా గీతాంజలి రమణకు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపతాన్ని బహుకరించి శాలువాతో సత్కరించారు పలు రాజకీయ అంశాలపైన చర్చించి రాబోయే ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతు కోరడం జరిగింది దానికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### – బహుమతుల ప్రధానోత్సవానికి హాజరైన ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట పట్టణం,కూచి వారిపల్లి నందు గురువారం యువతులు,మహిళకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి చమర్తి జగన్మోహన్ రాజుతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి రాజంపేట పార్ల మెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధు బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుసుమ కుమారి సుబ్రహ్మణ్యం నాయుదులు బహుమతులనుప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వ దినాలు భారతీయ సంస్కృతికి అద్దం పడుతాయని, మన పూర్వీకులు అందించిన ఆచార సంప్రదా యాలను మనం కొనసాగిం చాల న్నారు. అన్ని మతాలవారు పర్వదినాలను కలిసి కట్టుగా చేసు కోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శన మన్నారు. భారత దేశం గొప్ప లౌకికవాద దేశమని కొని యాడారు.ఈ ముగ్గుల పోటీల్లో యువతులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని వారు కితాబునిచ్చారు.

# యువతను మరోసారి మోసం చేసేందుకు సీఎం జగన్ ఎత్తుగడ

### – నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యువతను మరోసారిమోసంచేసేందుకు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఎత్తుగడ వేశారని మదనపల్లె నియోజ కవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు.మదనపల్లి పట్టణం రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు జాబ్ క్యాలెం డరుపై రాష్ట్ర తెలుగు యువత పిలుపు మేరకు నాదెండ్ల అరుణ్ తేజ మాట్లా డుతూ కేవలం గ్రూప్–2 నోటిఫికే షన్ మాత్రం విడుదల చేసి రాష్ట్రంలో యువతని మోసం చేస్తున్నార న్నారని ఆక్షేపించారు.అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. మోసపూరిత వాగ్దానాలలో భాగంగా ప్రతి ఏటాజాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తానని యువతను విద్యార్థులను నమ్మించి ప్రచారంలో అడ్డగోలు హామీలిచ్చి అధికార పీఠం ఎక్కగానేహామీలనుగాలి కొదిలేశారని విమర్శిం చారు.ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో మోసం చేయడానికి మళ్ళీ సిద్ధపడ్డాడున్నారని విమర్శించారు.అదేవిధంగా తన సమస్యలపరిష్కారంకోసంసమ్మె చేస్తున్న అంగన్వాడీ మున్ సిపల్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనేపరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమలో రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయూబ్ భాషా,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ భావజాన్,ప్రణయ్ రాయల్,శివ కృష్ణ,శివకుమార్,రఘు,బొగ్గు భాస్కర్,నజీబ్ తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతోనే రాజ్యాధికారం సాధిద్దాం...

### కాపు సంక్షేమ సేన రాష్ట్ర గౌరవసలహా దారులు శ్రీనివాసులు




**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరు ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధించాలని కాపు సంక్షేమసేన సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు, రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ ఆమంచి శ్రీనివాసరావు, అలియాస్ ఆమంచి స్వాములు పిలుపునిచ్చారు.పీలేరు మండలంలోని గూడరేవు పల్లి మార్గంలోని మొరవ వడ్డిపల్లి లోని ఎస్‌విఆర్‌కళ్యాణమండపంలో బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ పది, పదిహేను శాతం ఉన్న వాళ్ళు అధికారం, చేపట్టినప్పటికి రాష్ట్రంలో 25శాతం ఉన్న కాపులు, అధికారం కోసం ఐక్యమత్యంతో ఒక సైన్యంలా లక్షసాధన సాధించి, ముందున్న లక్ష్యాన్ని ఛేదించాలన్నారు.కాపు కాసిన కాపు రాజైతే ఎలా ఉంటాడో ఆనాడు శ్రీకృష్ణ దేవరాయలు చాటి చెప్పారని అన్నారు.నేడు మనకు అండగా రాజ్యాధికారం సాధించడానికి కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకుడు హరిరామ జోగయ్య ఉన్నారని, అందరూ కలిసి ఆయన అడుగులు జాడల్లో నడవాలని,రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక దీక్షతో ముందుకు వెళుతున్నారని ఆయన ఆశయం కోసం,ఆయన ఏ నిర్ణయం తీసుకున్న మనమంతా ఆయన నిర్ణయాన్ని కట్టుబడి ఉం డాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కుమార్, జనసేన పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బెజవాడ దినేష్, మదనపల్లి ఆర్ ఆర్ జ్యువెలర్స్ అధినేత రామా ంజులు, అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు రెడ్డిరాణి, కాపు సంక్షేమ సేనఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి దారం అనిత, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు మోకాటి సుబ్బయ్య. పాల్గొన్నారు.



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో గురువారం సాయంత్రం ఎంపిడిఒ కార్యాలయం నందు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలతో సమావేశమై గ్రామాలలో పలు రకాల సమస్యల గురించి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, మండలాధ్యక్షులు భవాని,వైఎస్ఆర్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమన వర్మ, మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ సుబ్బరామరాజు, మండల కన్వీనర్ సుధాకర్ రాజు, ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్, గునిశెట్టి రమేష్, సర్పంచులు, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు గోపి ఎంపీటీసీలు బండారు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన...




సమావేశంలో మాట్లాడుతూన్నా బ్యాంక్ మేనేజర్ మనోజ్ కుమార్ రెడ్డి

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని కలిచెర్ల గ్రామపంచాయతీలో గురువారంకేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తున్న వివిధ సంక్షేమ పథకములు అమలు తీరుపై ప్రజలలో అవగాహన కల్పించుట గాను సంచార వాహనం ద్వారా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ల ద్వారా ఆయుష్మాన్ భారత్, రెవెన్యూ సిబ్బంది ద్వారా పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, వెలుగు సిబ్బంది ద్వారా దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా పీఎంఆవాస్ యోజన , ఇంటింటికి త్రాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ గురించి , గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చేతివృత్తుల వారికి ఆర్థిక రుణ సహాయం కోసం విశ్వకర్మ పథకం ,అగ్రికల్చర్ ఆఫీసర్ వారి ద్వారా పీఎం కిసాన్ మరియు నానో ఎరువులు,డ్రోన్ల ద్వారా తెగులు నివారణ కలుపు నియంత్రణ మందుల స్ప్రేయింగ్ , లీడ్ బ్యాంకుల ద్వారా జీవన్ జ్యోతి బీమా యోజన ,సురక్ష బీమా యోజన,అటల్‌పెన్షన్ యోజన మొదలైనవి. ఈ కార్యక్రమం ద్వారా చర్చించి ప్రధానమంత్రి ప్రసంగాన్ని సంచార వాహనం ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్, సర్పంచ్ విశ్వనాధ్, ఎంపీడీవో శ్రీధర్ రావు ,యూనియన్ బ్యాంక్ మేనేజర్ మనోజ్ కుమార్ రెడ్డి,నియెజయకవర్గం కోఆర్డినేటర్ మనోహర్వాటర్ షెడ్‌పి ఓ రవీంద్ర ,సీనియర్ అస్సిట్ రమేష్, ఏపియం మధు శేఖర్ బాబు,ఏ పి ఓ మురళి,, ఇంజినీరింగ్ అస్సిట్ బాలాజీ నాయిక్, భవాని, కార్యదర్శి ఖాదర్ బాషా, కీర్తి,లలిత, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## యువత క్రీడ పోటీల్లో రాణించాలి

### ఉత్సాహంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



పుత్త కృష్ణచైతన్యరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు



బ్యాటింగ్ ఆడి ప్రారంభిస్తున్న కృష్ణ చైతన్య రెడ్డి

**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగాయ పల్లెలో ని అచ్చంత్రరాయపల్లె ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తనయుడు యువ నాయకుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు మామిళ్ళ చెన్నారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, చెన్న చరణ్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ధనుంజయ రెడ్డి, క్రీడాల్లో పాల్గొన్న వారు, యువ నాయకునికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఇరుజట్ల ఆటగాళ్లు ను పరిచయం చేసుకొని ముందుగా టాస్ వేసి శుభాకాంక్షలు తెలిపారు, క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమేనని క్రీడా స్ఫూర్తితో ఆడి స్నేహభావాన్నిపెంపొందించుకోవాలన్నారు, యువతచదువుతోపాటుక్రీడల్లో కూడా రాణించాలన్నారు, ఈ టోర్నమెంట్లో 34 జట్లు పేర్లు నమోదు చేసుకున్నారు, మొదటిరోజు నాలుగు జెట్లు ఆడడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు ఎర్రమాచి గ్రామ సుబ్బారెడ్డి, మండలటిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి రామ చంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగన బోయిన హరికృష్ణ యాదవ్, కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి దర్శ వెంకట సుబ్బ రాయుడు, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దూరి సురేష్, రాజేష్, మండల బీసీ నాయకులు ఓబులేష్ యాదవ్, కడప పార్లమెంట్ ముస్లిం మైనారిటీ టిడిపి అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్‌జంపాల నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు రెడ్డి కరీం, ఐటిడిపి నబి రసూల్, శంకర్ లు, దివాకర్ రెడ్డి, గోటూరు టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య, వెంకటబ్బారెడ్డి, శివారెడ్డి, పుత్త ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు శ్రీ లక్ష్మీ మాధవ స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరగనున్న సంక్రాంతి ఉత్సవాలకు మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ శెట్టిపల్లి రఘురామిరెడ్డిని,నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డినిఆహ్వానించారు ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భూమి రెడ్డి సుబ్బరాయుడు డైరెక్టర్ ఎలిసెట్టి ప్రసాద్ జిటి శ్రీధర్ కె.వి రామకృష్ణ పాల్గొన్నారు.




సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## రా కదలిరా బహిరంగ సభలు విజయవంతం

### – టీడీపీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలు విజయవంతం పై గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన రా కదలిరాబహిరంగసభలు విజయవంతంగా జరిగాయని, ఈ సభలకు ప్రజలు తండోపతం డాలుగా తరలి వచ్చారని ఈ సభల ద్వారా బాబు ప్రజలకు ఈ వైఎస్ఆర్సీపీ నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి, ప్రభుత్వంలో జరుగు తున్న అన్యాయాలను వివరిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని, రాబోయేది ఖచ్చితంగా టిడిపి జనసేన ప్రభుత్వమేనని తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమలు రాలేదు, యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని, ఒక్క ఛాన్సు అంటూ వచ్చిన ఈ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వమేనని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని అన్నారు. రాబోయే చంద్రన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులుచెన్నకృష్ణ, వెంకటస్వామి, రమణ మూర్తి, రామంజులు, రసూల్ ఖాన్, నాగేంద్ర, కేవీ రమణ, చంద్ర బసివి, శీన, జహీర్, నారాయణ స్వామి, మోహన, శివ, విజయ్ కుమార్, రెడ్డెప్ప, మోహన, సుబ్బినాయుడు, బషీర్, చెన్నకేశవలు, నాగభూషణ, గాండ్ల రెడ్డెప్ప,ప్రతాప్, ఈశ్వరప్ప, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా తట్టి శ్రీనివాసులు రెడ్డి

### – శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు,పుర ప్రముఖులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మనుగా తట్టి శ్రీనివాసులు రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో తట్టి శ్రీనివాసులు రెడ్డికి వైసిపి నాయకులు,పుర ప్రముఖులు పూలమాలలతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.ఈ కమిటీకి గౌరవ చైర్మనుగా ఎమ్మెల్యే నవాజ్ బాషా వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సహకరించిన మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి,ఎమ్మెల్యేనవాజ్‌బాషా,స్థానికవైఎస్ఆర్సిపినాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించారని,వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



## ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీల నిరసన

– ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

– అంగన్వాడి యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు చేపట్టిన నిరసనపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవిలో అన్నారు 30వ రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం వీరికి మద్దతుగా సిఐటియు నాయకులు ఏఐటిసి నాయకులు మద్దతు పలికిఅంగన్వాడిలోకోరికలునెరవేర్చాలనివాడితోపాటు నిరసన కార్యక్రమాలు పాల్గొన్నారు అనంతరంజమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూనిరసనవ్యక్తంచేశారు.ప్రభుత్వంఅంగన్వాడీల సమ్మెను అణిచివేయాలనినోటీసులు ఇస్తుందని తాము నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని ఉద్యమాన్నిమరింతఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ ,లక్ష్మీదేవి, నరసమ్మ,కులాయమ్మ,సిఐటియునాయకులుదాసరి విజయ్ పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరునికి భస్మహారతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ప్రదోశకాలంలో ఉజ్జయిని మహాకా ళేశ్వరునికి చేసే విధంగా ఘనంగా భస్మాహోతి ఇచ్చారు. వేకువజామున అగస్త్యేశ్వరునికి రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి పంచామృతా భిషేకం, కుంకు మార్చనలుచేసి ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి అగస్త్యేశ్వరుని మూలవిరాట్ను వేదపండితులు భస్మంతో అభిషేకించారు. అనంతరం భస్మహారతి ఇచ్చి భక్తిశ్రద్ధలతో పరమేశ్వరున్ని ప్రార్థించారు. ప్రతి నెల అమావాస్య రోజున స్వామివారికి భస్మహారతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఈఓ శంకరబాలాజి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, వేదపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ డైరీ ఆవిష్కరణ



**కడప సెవెన్‌రోడ్స్ మేజర్‌న్యూస్:** ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ వైఎస్ఆర్ జిల్లా డైరీ ఆవిష్కరణ క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం జిల్లా చైర్మన్ నంద్యాల రాజశేఖర్ వారి ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని డాక్టర్ సి శారదమ్మ గారి చేతులు మీద సంఘం యొక్క డైరీ మరియు క్యాలెండర్ 2024 ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా డా. శారదమ్మ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో జిల్లా ప్రగతి నివేదికల్లో ముందుందన్నారు ఇలానే మీరందరూ సమిష్టిగా కృషిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా నంద్యాల రాజశేఖర్ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో అమలవుతున్న పథకాల గురించి ఆప్స్ ఉద్యోగులకు చాలా ఇబ్బందికరంగా మారాయని వాటిని సరళీకరించాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సి. చాంద్ బాషా, అన్నమయ్య జిల్లా చైర్మన్ జయప్రకాష్, సి. సదాశివయ్య, వెంకటసుబ్బయ్య ,వరదయ్య, వెంకటసుబ్బయ్య, బాబు నాయక్, విద్యాసాగర్, లావణ్య లక్ష్మి, మనీ, జైపాల్, సాల్మన్ రాజు, సునీల్, ఖాదర్ బాబు, ఆనంద్ బాబు, గోపాలకృష్ణయ్య, శివ లక్ష్మమ్మ, షాహిదా బేగం, గంగయ్య, మోహన్ సాయి, వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు



## వెలుగు సంస్థను సందర్శించిన వైసిపి నాయకులు నిస్సార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాలను గురువారం వైఎస్ఆర్సిపి నాయకులు నిస్సార్ అహ్మద్ సందర్శించారు. ఇందులో భాగంగా వృద్ధులు దుప్పట్లు అందజేసి,చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. ముందుగా వెలుగు సెక్రెటరీ ఎం. ఉదయ మోహన్ రెడ్డి తమ సంస్థలో వృద్ధులకు చిన్నారులకు అందజేస్తున్న సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ఎంతోమంది పండుటాకులు,చిన్నారులను చేరదీసి వారి ఆలనా పాలన చూస్తున్న ఉదయ మోహన్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. వెలుగు సంస్థ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అదేవిధంగా ఇటీవలమదనపల్లిపట్టణంలోనిప్రముఖవిద్యాసంస్థల అధినేతలను, ప్రముఖులు,వైసిపి నాయకులను కలుసుకోవడం జరుగుతోందని,ఈ నేపథ్యంలో వెలుగు పాఠశాల నిర్వాహకులు ఎం. ఉదయ మోహన్ రెడ్డిని కలుసు కోవడం ఆనందంగా ఉందన్నారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సహస్ర చండికా మహాయాగం పూర్ణా హుతిలో పాల్గొన్న రెడ్యం

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని గుడిపాడు గ్రామం లో శ్రీదేవి, భూదేవి, శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో జరిగే శ్రీ సహస్ర చండీకా మహా యాగం చివరి రోజు గురువారం జరిగిన పూర్ణాహుతిలో తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన తనయుడు రెడ్యం వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి లు పాల్గొని అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. ప్రదాన అర్చకులు వెల్లాలా నరసింహయ్య శర్మ ఆహ్వానం మేరకు రెడ్యం, ఆయన కుమారుడు వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు వెల్లాల నరసింహయ్య శర్మ రెడ్యం ను ఘనంగా సన్మానించారు.



## ఉత్సాహంగా మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం ఉదయం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు రెండో రోజు ఎంతో ఉత్సాహం గా జరిగాయి. ఎంపిడిఓ ఎ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, పెండ్లురు సర్పంచ్ నాగెళ్ల మహేశ్వర్ రెడ్డిప్రారంబించి వాటిని తిలకించారు. వారు ముందుగ క్రికెట్ కబడ్డీ ఆటల పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అయా గ్రామాల్లో విజేతలు గ నిలిసిన వారు మండల స్థాయి లో ఆడుతున్నారు అని మండల స్థాయిలో గెలిచిన వారు నియోజక వర్గ స్థాయి లో ఆడుతారు అని వారు అన్నారు,అంతే కాకుండా మండల స్థాయి లో క్రికెట్ లో విజేతలుగా నిలిచిన వారికి వేముల మండలం వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి ఆర్థిక సహాయం తో ఫైనల్ విన్నర్ కి 10000 అలాగే రన్నర్ కి 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని వారు అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ,గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసి వారిని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేలా చేయాలన్నఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రవేశపెట్టారన్నారు. నేడు క్రికెట్ లో వేముల ,వి. కొత్తపల్లి టీమ్‌లుఫైనల్‌లో తల పడనున్నాయి. కబడ్డీ ఎంతగానో ఆకట్టుకుంది,కబడ్డీ పోటీలు చూడటానికి ప్రజలుపెద్దఎత్తున పాల్గొన్నారు,కబడ్డీ లో వి. కొత్తపల్లి టీమ్ విజయం సాధించింది అలాగే బ్యాట్మెంటన్ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెం కట



నారాయణ పెండ్లురు సర్పంచ్ నాగెళ్ల మహేశ్వర్ రెడ్డి,వేముల సర్పంచ్ సాకే రామం జనమ్మ, నాగప్ప, కో ఆప్షన్ మండి మా పీరా, జేసియస్ కన్వీనర్ వడ్ర రవీంద్రా రెడ్డి,శ్రీకాంత్, వేమ నారాయణరెడ్డి,సిబ్బంది సులోచన్, శశి, కల్యాణి, ఇమం బాషా, నిత్య, శశికళ, ఉమాపతి, నారాయణ స్వామి,మల్లికర్జున, జయ ప్రకాష్,ఛాపెల్, మహేంద్ర, సాయి ద్వితేష్, నారాయణ స్వామి, ప్రసాద్, వెంక టేష్,అశ్విని ,కల్యాణిగ్రామీణప్రాంత క్రీడాకారులు పాల్గొన్నారు.

## చందన స్వయం సహాయక మహిళ గ్రూపుకు ఎమ్మెల్యే రాచమల్లు అండ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధి లోని చందన స్వయం సహాయక మహిళ గ్రూపుకు గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 1లక్ష 40వేలు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చందన డ్వాక్రా సంఘంలోని మహిళలకు గ్రూపు రుణము చెల్లింపులో గ్రూపు లీడర్ నగదును ఉంచుకొని తిరిగి చెల్లించని కారణంగా మిగిలిన మహిళలపై రుణము చెల్లించాల్సి ఉందని విషయం ఎమ్మెల్యేను మోస



పోయిన మహిళలు కలిసి తమ గోడును ఆయన దృష్టికి తెచ్చారు. గ్రూపులో మొత్తం 2 లక్షల 80వేలు చెల్లించాల్సి ఉండగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 1,40,000 చెల్లించి మహిళలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని బాధిత మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్పీసిపి మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, మాజీకౌన్సిలర్‌సౌరి సుభాష్ రెడ్డి, నాయకులు ఎద్దుల రాయపరెడ్డి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో నేడు జయహో బీసీ సమావేశం

– రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జయహో బీసీ సదస్సు విజయవంతంగా ముగిసిందని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ ప్రతి మండల కేంద్రాలలో జయహో బీసీ సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారని, ఇందులో భాగంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని రైల్వే కోడూరులో నేడు అనగా (శుక్రవారం) జయహో బీసీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కురబలకోట మండలం, అంగళ్లులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు టిడిపి ఇంఛార్జ్ కస్తూరి విశ్వనాధ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగు తుందన్నారు. త్వరలో ఏపీలో జరుగబోవు శాసనసభ ఎన్నికల సమరానికి బీసీలను సమాయత్తం చేయాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గాల వారీగా జయహో బీసీ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నేటి నుండి అన్ని నియోజకవర్గాల్లో జయహో బిసి ప్రచార రథాల ద్వారా బీసీలకు అవగాహన కల్పించడానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇందులో భాగంగా ముఖ్యంగా బీసీ స్టేట్ మానిటరింగ్ కమిటీ



సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కావున రాజంపేట పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గం,మండల,గ్రామ కమిటీవిభాగాలసభ్యులు,సాధికార కమిటీ సభ్యులు, బీసీ ముఖ్య నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీసీలుఆధికసంఖ్యలోహాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





# ఆంగ్లేయుల వెన్నుల్లో వణుకు పుట్టించిన యోధుడు వడ్డె ఓబన్న

– ఆయన సేవలు కొనియాడిన వడ్డెర కులప్రముఖులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు,వడ్డెర కులస్తుల ముద్దుబిడ్డ, ఆంగేయులను తరిమికొట్టిన వీరుడు వడ్డె ఓబన్న 217వ జయంతి వేడుకలను గురువారం వడ్డెర కులస్తులు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా స్థానిక చౌడేశ్వరీ సర్కిల్ నందు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర కులంలో జన్మించిన ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షుడిగా, యుద్ధ వీరుడిగా,ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి స్వాతంత్ర సాధనకు కృషి చేశారని కొనియాడారు. అలాంటి గొప్ప వీరుడు వడ్డెర కులంలో జన్మించడంవడ్డెరజాతికి గర్వకారణమన్నారు.ఏటా ఓబన్న జయంతి,వర్ధంతి వేడుకలను వడ్డెర కులస్తులు ఆనవాయితీగా నిర్వహించాలని తీర్మానించారు. ముఖ్యంగా ఓబన్న చరిత్రపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు.వడ్డెర కులస్తులు ఓబన్న అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలంటూ సంఘం నేతలు పిలుపునిచ్చారు.ఐకమత్యంతో కలిసి నడిచినప్పుడే వడ్డెరల అభివృద్ధి సాధ్యమన్నారు. హక్కులు, చట్టాలు, పదవులు,రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ముందుకెళ్లాలని పేర్కొన్నారు.ఈనేపథ్యంలో మదనపల్లె నియోజకవర్గంనుంచివందలాదిగా వడ్డెర కులస్తులు హాజరై విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘంనాయకులుఆర్.ఎన్. ముని,బండి ఆనంద్, కౌన్సిలర్ శ్రీనివాసులు,డ్యాన్స్ రెడ్డెప్ప, నాగరాజ, నాగేంద్ర,టైగర్‌శీనా,పద్మనాభరాజు, మేకల రెడ్డి శేఖర్,బొమ్మనచెరువుగోపాల్,రిటైర్డు టీచర్ రెడ్డెప్ప, బీఏరాజు పెద్దఎత్తున వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

# దివంగత కొల్లం బ్రహ్మానందరెడ్డి జ్ఞాపకార్థంగా క్రికెట్ పోటీలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో అత్యంత వైభవంగా కె.బాబుల్ రెడ్డి ట్రోఫీ క్రికెట్ పోటీలను, కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దివంగత కొల్లం బ్రహ్మానంద రెడ్డి జ్ఞాపకార్థం అత్యంత వైభవంగా క్రికెట్ పోటీలను 13వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, మండల అధ్యక్షులు ముద్దా బాబుల్ రెడ్డిల సహకారంతో నిర్వహించే ఈ పోటీలలో పుల్లంపేట, రైల్వే కోడూరు, చిట్వేలి, పెనగలూరు ,రాజంపేట మండలాల తో పాటు సమీప మండలాల క్రీడాకారులందరూ కూడా పాల్గొనవచ్చునన్నారు. 13వ తేదీ నుంచి ఈ నెల చివరి వరకు నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50,000 రూపాయలు, రెండో బహుమతిగా 30,000 రూపాయలు అందజేయనున్నట్లు వారు తెలిపారు .మండల పరిధిలోని మల్లెంవారిపల్లి గ్రామంలో నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేఆసక్తిగలక్రీడాకారులు 70950 55 398 87906 19015, 9052873964, 7989095478లను సంప్రదించాలన్నారు.ముందుగా 1000 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

# మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం గుంటూరు కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ శాఖ ఏడాది కాలానికి గాను ఈ ఉత్తర్వులు జారీ చేశారు.కొత్త మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీలో గౌరవ చైర్మన్‌గా మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా,చైర్మన్‌గా తట్టి శ్రీనివాసులు రెడ్డి,వైస్ చైర్మన్లుగా మన్నవరం రామచంద్ర, వెంకటేష్ బాబు,సభ్యులుగా బి.లక్ష్మీదేవి, ఎ.వి.అపర్ణ, సి.సుమ, సి.పి.రమణప్ప, సి.బయన్న,ఎన్.జయమ్మ,బి.శంకర్ నాయక్,మేకల రేణుక,జి.రెడ్డెమ్మ, రెడ్డిపల్లి ఆశా,షేక్ ప్యారేజన్, యస్.మాధవరెడ్డి,తిరుమలరెడ్డి గారి గంగుల్ రెడ్డి,పాక్స్ అధ్యక్షుడు మదనపల్లె,జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి అన్నమయ్య జిల్లా, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మదనపల్లె, మున్సిపల్ చైర్ పర్సన్ మదనపల్లె మున్సిపాలిటీ తదితరులు సభ్యులుగా నియమితులయ్యారు. వీరుఏడాది కాలంపాటు పదవిలో కొనసాగనున్నారు.మొత్తం 20 మంది సభ్యులతో కూడిన కమిటీ మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి గాను సేవలు అందించనున్నారు.



# ఆపస్ క్యాలెండర్ రూపకల్పన అద్భుతం

– విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు కితాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) 2024 సంవత్సరంక్యాలెండర్లు,డైరీల రూపకల్పన అద్భుతంగా ఉందని విజయభారతి పాఠశాలకరస్పాండెంట్‌డాక్టర్ఎన్. సేతుకితాబునిచ్చారు.గురువారం విజయభారతి పాఠశాల ఆవరణంలో ఆపస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రమణారెడ్డితో కలిసి డాక్టర్ ఎన్.సేతు ఆపస్ క్యాలెండర్,డైరీలను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్.సేతు మాట్లాడుతూ క్యాలెండరులో ఇస్రో శాస్త్రవేత్తల గురించి,యోగ గురించి పొందుపరచడం ఆలోచింపజేసే విధంగా ఉన్నాయన్నారు.విద్యార్థుల్లో దేశభక్తి,నైతిక విలువలు పెంపొందించే విధంగాఉపాధ్యాయులుకృషిచేయాలనిపేర్కొన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ఉపాధ్యాయసంఘంఅన్నమయ్యజిల్లాప్రధాన కార్యదర్శి కే.రమణారెడ్డి, ఆపస్ నాయకులు మనోహర్,హరినాథ్,సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ కార్మికుల గోడు పట్టదా

– 20 నెలల పెండింగ్ వేతనాలు రాక కార్మికుల పరిస్థితి అగోమ్యగోచరం

– సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు

**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్ మండలం లో స్వచ్ఛ భారత్ కార్మికులతో పనిచేయించుకోవడంలో ఉన్న శ్రద్ధ వారికి వేతనాలు ఇవ్వడంలో ఉండదా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ సూటిగా ప్రశ్నించారు. గురువార బద్వేల్ మండలం పది పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా .. అనంతరం ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ:– గ్రామాలలో అతి తక్కువ జీతంతో క్లీన్ అండ్ గ్రీన్‌గా చేసే స్వచ్ఛభారత్ కార్మికులకు 20 నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు 2022వ సంవత్సరం స్వచ్ఛభారత్ కార్మికులకు పదివేల వేతనం ఇవ్వాలని 680 జీవో విడుదల చేసినప్పటికీ అది ఇప్పటికి కూడా అమలు కాకపో వడం దౌర్భాగ్యం అన్నారు కనీసం ఈ 6000 వేల వేతనం అయిన ఇస్తున్నారా అంటే 20 నెలలుగా ఇవ్వడం లేదు వారి పోషణ ఎలా జరగాలని వారన్నారు అధికారులను అడిగితే పైనుంచి డబ్బులు రావడం లేదు మేము ఏమీ చేయలేని పరిస్థితి అంటున్నారు సర్పంచుల నిధులనుండి రావాల్సిందే వారు మాకే రావడం లేదు మేము ఎలావేయాలిఅంటున్నారుఇక మేము చేయగలిగింది ఏమీ లేదని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చ లేనందునే అంగన్వాడీలు కానీ మున్సిపల్ వర్కర్స్ కానీ రోడ్డు మీదికి వచ్చి సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చింది కనీసం చెత్త పూడ్చేవారికి కూడా 20 నెలలుగా వేతనాలు చెల్లించ లేదంటే ఇంతకంటే దౌర్భాగ్యమైన ప్రభు త్వం ఉందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు కనీసం సంక్రాంతి పండుగ సందర్భంగా అయినా స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్మికులు కూడా సమ్మె చేయవలసిన పరిస్థితి వస్తుందని ఆయన పేర్కొన్నారుఈకార్యక్రమంలో.స్వచ్ఛభారత్ కార్మికులు ఆనందరావు కళ్యాణ్ శేఖర్ విల్లయ్య గోపయ్య ఓబయ్య ప్రవీణ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు



# సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటువంటి శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి మరియు ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకం తో ఈ ఆలయానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారంపెద్దసంఖ్యలోఅన్నదానకార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతోచేపట్టడం జరుగుతుందన్నారు.అనంతరంఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవనిర్వాహకులు,అన్నదానఉదయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరైన వేయండి జీతాలైన పెంచండి

– అంగన్వాడీలు ఉరితాల్లతో నిరసన

– 31వ రోజు సమ్మె యూటీఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్



**కలసపాడు మేజర్ న్యూస్:** బద్వేల్‌లో సిఐటీయూ జిల్లా కార్యదర్శి కె నాగేంద్రబాబు లుమాట్లాడుతూ గురువారంస్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 31వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉరితాల్లతో నిరసనఅతి తక్కువ వేతనం పొందుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం నిరాకరించడం అమానుషమాని,దశాబ్దాల పాటు పనిచేసిన వారికి గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని, కోర్కెల పరిష్కారానికై గడచిన 30రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రిలో, ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని,సమ్మెను ఉక్కుపాదంతో అణిచి వేయడానికి ప్రయత్నం చేయటం సబబు కాదని, సమ్మెపై ఏస్మా ప్రయోగిం చడం దుర్మార్గమని, ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పి వంచిచారని, ఉద్యోగులను తొలగిస్తామని బెదిరించడం సరైంది కాదని,అంగన్వాడీల సమ్మెకు లబ్ధిదారులు,ప్రజలు,సంఘాలు, రాజకీయ పక్షాల మద్దతు ఉందని, సమ్మె భవిష్యత్తులో మరింత ఉధృతం అవుతుం దని,అంగన్వాడీల న్యాయమైన కోరికలు అంగీక రించి,నిర్బంధ చర్యలు విడనాడి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో సిఐటీయూ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిఫి జిల్లా అధ్యక్షులు ఎంచిన్ని డిఫీ నాయకులు సరీఫ్,సురేంద్ర, గురయ్యా, వ్యవసాయ కార్మిక సంగం నాయకులు కదిరయ్యసి ఐ టీ యూ నాయకులు రాజగోపాల్ ఐద్వా అనంతమ్మ, నాగమ్మ అంగన్వాడీ నాయకురాలు సుభాషిణి హుసేనమ్మ జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ ,కృష్ణవేణి ,ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం : ముగ్గురు అరెస్టు



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** కర్ణాటక నుంచి మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు...బి.కొత్తకోట మండలంలోని బయప్పగారిపల్లి పంచాయతీ పప్పిరెడ్డిగారి పల్లి గ్రామంలోగురువారండీఎస్పీప్రశాంత్,పోలీస్‌సిబ్బంది, స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సిబ్బంది, సంయుక్తంగా దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా రూ.1,50లక్షల విలువైన 3,840 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు తో పాటు టయోటా ఇన్నోవా, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన పీటీఎం కు చెందిన జగదీష్, బీతిరిపల్లి రెడ్డప్ప రెడ్డి, ఎర్రమ్మగారి పల్లికి చెందిన రెడ్డి నరసింహులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ తెలిపారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. కర్ణాటక నుంచి మద్యాన్ని తరలించిన, పేకాట, కోడిపందాలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనీ డిఎస్పి ప్రశాంత్ హెచ్చరించారు.

## శాంతిరథానికి ఆకేపాటి దాతృత్వం ఐదు లక్షలు విరాళం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎందరో సేవామూర్తులు తమకు తోచిన విధంగా సహాయం చేస్తూ సేవ చేస్తూ చిట్వేలి మండలానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు సందేహం లేదు జనార్దన్ రావు అలియా జానీ బాడీ ఫ్రెజర్ ను మానవతా సంస్థకు సమకూర్చిన విషయం పాఠకులకు విదితమే నేడు ఎందరో పేద ప్రజలు దానిని ఉపయోగించుకుంటూ నారు చిట్వేలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాంతిరథం సమకూర్చాలని అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఎందరో మండలంలో పురా ప్రముఖులను కలుస్తూ ప్రయత్నాలు చేస్తూ ఉన్నప్పుడు ఆకేపాటివెంకటరెడ్డి రూపంలో వారికి ఆపద్బాంధవుడు లాగా దాదాపు 5 లక్షల రూపాయల వరకు తను రథం కోసం ఇస్తానని ఆయన తెలియజేయడం ఆయనకు ఉన్న మంచితనం సేవా భావం పేద ప్రజలకు ఏదో చేయాలని తపన ప్రస్ఫుటమవుతుంది. ఇలాంటి మహానుభావునికి చిట్వేలి మండల ప్రజలందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** గురువారం రైల్వే కోడూరు మండల%శీ% అనంతరజుపేట గ్రామం నందు బుధవారం మరణించిన పంజ%శీ% విజయ రంగారెడ్డి మామ సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పరామర్శించి ,తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, యువ నాయకులు సందీప్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయి,స్థానికఎంపీటీసీ మల్లికార్జున వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్‌ను సంక్రాంతి ఉత్సవాలకు ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు శ్రీ లక్ష్మీ మాధవ స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరగనున్న సంక్రాంతి ఉత్సవాలకుతిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్‌ని శాలువాతో సన్మానం చేసి ఆహ్వానించిన ఆలయ కమిటీ చైర్మన్ భూమి రెడ్డి సుబ్బరాయుడు డైరెక్టర్ ఏలిశెట్టి గురు ప్రసాద్ శీలం లాలయ్య జిటి శ్రీధర్ కె.వి రామకృష్ణ తదితరులు ఆహ్వానించడం జరిగింది.



## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆర్థిక సహాయంతో సచివాలయం సిబ్బందికి క్రికెట్ పోటీ



**వేముల మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆర్థిక సహకారంతో సంక్రాంతి సంబరాలు ను నేడు అనగా శుక్రవారం సచివాలయం సిబ్బందికి అలాగే వాలంటీర్లకు క్రికెట్ పోటీలు అలాగే కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి పేర్కొన్నారు.మండలం లోని 9 గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న సచివాలయం సిబ్బందికి అలాగే వాలంటీర్లకు క్రికెట్ పోటీలు అని సచివాలయం సిబ్బంది ఒకటీమ్ గా వాలంటీర్లు ఒక టీమ్ గా ఆడుతారు అని అన్నారు.మన వారికి క్రికెట్ అలాగే ఆడవారికి కబడ్డీ అని అన్నారు.క్రికెట్ లో విజేతకు 10000 అలాగే రన్నర్ కి 5000 నగదు బహుమతి అని,అలాగే కబడ్డీ లో విజేతకు 5000 అని అన్నారు .ఈ నగదు బహుమతి ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అందిస్తారు అని కావున ప్రతి ఒకరు పాల్గొని విజయ వంతం చేయాలి అని గురువారం ఉదయం ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు.

## 13న కె.బీ.ఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలు ప్రారంభం

పుల్లంపేట మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దివంగత బ్రహ్మానంద రెడ్డి జ్ఞాపకార్థం అత్యంత వైభవంగా(కె బి ఆర్ ) క్రికెట్ పోటీలను 13వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం కొల్లం గంగిరెడ్డి మండల అధ్యక్షులు ముద్దా బాబు రెడ్డిల సహకారంతో నిర్వహించే ఈ పోటీలలో పుల్లంపేట, రైల్వే కోడూరు, చిట్వేలి, పెనగలూరు ,రాజంపేట మండలాలతోపాటుసమీప మండలాల క్రీడాకారులు కూడా పాల్గొనవచ్చున న్నారు. 13వ తేదీ నుంచి ఈ నెల చివరి వరకు నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50,000 రూపాయలు, రెండో బహుమతిగా 30,000 రూపాయలు అందజేయనున్నట్లు వారు తెలియజేశారు. మండల పరిధిలోని మల్లెం వారిపల్లి గ్రామంలో నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేఆసక్తిగలక్రీడాకారులు70950 55 398 87906 19015, 90528 73964, 7989095478ల ను సంప్రదించాలన్నారు. 1000 రూపాయలు చెల్లించిపేరు నమోదు చేసుకోవాల్సిందిగానిర్వాకులు ఒక ప్రకటన లో తెలిపారు

## సంక్రాంతి ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్రకు ఆహ్వానం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు శ్రీ లక్ష్మీ మాధవ స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరగనున్న సంక్రాంతి ఉత్సవాలకుమైదుకూరు మున్సిపాలిటీ చైర్మన్ మాచనూరు చంద్రకి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించి సంక్రాంతి ఉత్సవాల కరపత్ర పుస్తకాన్ని అందించి ఆహ్వానించిన ఆలయ కమిటీ చైర్మన్ భూమి రెడ్డి సుబ్బరాయుడు డైరెక్టర్ ఏలిశెట్టి గురు ప్రసాద్ శీలం లాలయ్య జిటి శ్రీధర్ కె.వి రామకృష్ణ తదితరులు సంక్రాంతి ఉత్సవానికి ఆహ్వానం పలకడం జరిగింది.

## సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన రాష్ట్ర కార్యదర్శి



**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని గురువారం చీరాల ఇంచార్జి జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు జనసెన నాయకులుమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. అనంతరం ఒకరికొకరు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానించు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనసేన,మదనపల్లి జనసేన నాయకులు రామాంజ నేయులు,కాపు సంక్షేమ నాయకులు శరత్ బాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కేసులపేరుతో సామాన్యులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు

### ఎక్సైజ్ అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సామాన్య, మధ్య తరగతి పేద ప్రజల పట్ల ఎక్సైజ్ అధికారుల తీరు సరిగాలేదని అవసరానికి మద్యం తీసుకెళ్తే పట్టు కొని కేసులు నమోదు చేసి పేద ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని అటువంటి వాటిని ఉపేక్షించబోమని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేద ప్రజల పైన ఎక్సైజ్ అధికారుల ప్రతాపం చూపిస్తున్నారని, కేసులు పెట్టి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారని ఇది తగదని ఎక్సైజ్ అధికారులను హెచ్చరించారు. మద్యం అక్రమ రవాణాగా వ్యాపారం చేస్తున్న వారిని వదిలిపెట్టి అవసరాలకు మద్యం తీసుకుంటున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వ ధర నిర్ణయం ప్రకారమే కొనుగోలు చేసి తీసుకుంటున్న వారిపై ఏమిటి ఈ కేసులు పెట్టడం అని నిలదీశారు. పేద ప్రజలకు ఎప్పటికీ అండగా ఈ రాచమల్లు ఉంటాడని స్పష్టం చేశారు.

## యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం

### స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయని స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ధ్యానచంద్ క్రీడామైదానం నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్నటువంటి ఆటలను ప్రారంభిస్తూ ముందుగా క్రీడా సభ్యులను పరిచయం చేసుకుని ఆడదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ ఆలోచనలను తెలియజేస్తూ పెద్ద ఎత్తున యువతలో క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఒక చక్కటి ఉత్సాహభరితమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా క్రీడా సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్, డానియల్ పురుషోత్తం మరియు ఇతర క్రీడా సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి నైపుణ్య కోర్సులలో ఉచిత శిక్షణ

## అర్హుతను బట్టి ఉపాధి అవకాశాలు..

కడప మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా కడప జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య వృత్తి విద్య కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, సోలార్ పివి ఇన్‌స్టాలర్ సూర్యమిత్ర,సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్,ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్,ప్రొడక్షన్ మెషిన్ ఆపరేటర్,రిటైల్ సేల్స్ అసోసియేట్,జనరల్ డ్యూటీ అసిస్టెంట్,లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్,జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామన్నారు ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కడపలోనీ జిల్లా కోర్ట్ ఎదురుగా స్మిత రోడ్ లొ ఉన్న తమ శిక్షణ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు సుమారు 90 రోజులు పాటు ఉచిత శిక్షణ మరియు గుర్తింపబడిన సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు శిక్షణ అనంతరం అర్హతలను బట్టి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9063082227 నంబర్ పై సంప్రదించాలని తెలిపారు..